ప్రజాశక్తి

శనివారం 11 మార్చి 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

సచివాలయాల్లో ఖాళీలు

- దీర్ఘకాలికంగా భర్తీ అవ్వని పోస్టులు
- కొందరు సెలవుల్లో.. మరికొందరు సస్పెన్షన్

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

గ్రామ, వార్డు సచివాలయ ఖాళీలు దీర్ఘకాలికంగా భర్తీ కావడం లేదు. 2019 నవంబరులో ఉమ్మడి జిల్లాలో తొలి సారిగా 1326 గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగులను నియమించారు. మొత్తం 14 రకాల ఉద్యోగాలకు అప్పట్లో 17 వేల మందిని ఎంపిక చేశారు. అప్పట్లో కొన్ని పోస్టులకు అభ్యర్థులు పూర్తి స్థాయిలో లేకపోవడం వల్ల కొన్ని శాఖల్లో ఇప్పటికీ ఖాళీలు కొనసాగుతున్నాయి.

ప్రధానంగా పశు సంవర్ధకశాఖలో వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు జిల్లాలో దాదాపు 420 ఖాళీలున్నాయి. ఉద్యాన శాఖ అసిస్టెంట్ పోస్టులకు 100 ఖాళీలు, మహిళా పోలీసు పోస్టులకు 55 ఖాళీలు, విద్యుత్ శాఖలో ఎనర్జీ అసిస్టెంట్‌పోస్టులు కూడా 100కి పైగా ఖాళీలు ఉన్నాయి. గ్రామ సర్వేయర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, వెల్ఫేర్ అసిస్టెంట్, ఎనిమిటీస్ కార్యదర్శి, వార్డు ప్లానింగ్ కార్యదర్శులపోస్టులు కలిపి 350 వరకు ఖాళీగా ఉన్నట్టు తెలిసింది. మొత్తంగా 975 పోస్టులు ఖాళీగా ఉన్నట్టు తెలిసింది. అంతేగాక గుంటూరు, తెనాలి తదితర పట్టణాల్లో ఉన్నత చదవుల కోసం, పోటీ పరీక్షలకు వెళ్లడానికి సిద్ధమవుతున్న ఉద్యోగులు కొంతమంది దీర్ఘకాలిక సెలవులలో ఉన్నారు. వివిధ ఆరోపణలపై ఇప్పటికే దాదాపు 30 మంది వరకు సస్పెండ్ అయ్యారు. మెరుగైన ఉద్యోగాల కోసం కొంత మంది ఈ ఉద్యోగాల నుంచి తప్పుకుంటున్నారు. వేతనం చాలా తక్కువగా ఉండటం వల్ల ఉన్నత విద్యార్హతలు ఉన్నవారు ఇతర ఉద్యోగాల వైపు దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే కొంత మంది ఉద్యోగాలకు రాజీనామా చేసి ఇతర ఉద్యోగాల్లో చేరారు.

2019 సెప్టెంబరు 1 నుంచి ఎనిమిది వరకు జరిగిన రాత పరీక్షలకు జిల్లాలో రెండు లక్షల మంది దరఖాస్తు చేశారు. రాత పరీక్ష కఠినంగా ఉందని అప్పట్లో అభ్యర్థులు వాపోయారు. కఠిన రాత పరీక్షల్లో 17 వేల మంది

2లో

గుంటూరు డిఇఒ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న ఉపాధ్యాయులు

అసలు కారణాలను వదిలేసి కక్షసాధింపా?

- అధికారుల తీరుపై ఉపాధ్యాయుల ఆందోళన
- డిఇఒ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రస్థాయి అధికారుల నుండి మండల స్థాయి అధికారుల వరకూ పాఠశాలల్ని సందర్శిస్తూ వెళ్లిన ప్రతిచోటా టీచర్లను ఏదో ఒక పేరుతో సస్పెండ్ చేయటాన్ని యుటిఎఫ్ ఆధ్వర్యంలో డిఇఒ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎఎన్.కుసుమకుమారి మాట్లాడుతూ బోధన సజావుగా సాగకపోవటానికి అసలైన కారణాలను ఒదిలేసి, కేవలం ఉపాధ్యాయులను బాధ్యుల్ని చేయడం, వారిని సస్పెండ్ చేయటం కక్షసాధింపు చర్యన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ మాట్లాడుతూ పాఠశాలలో పోస్టులను బ్లాక్ చేసి, ఉన్న ఖాళీలను నింపకుండా అరకొర సిబ్బందితో పనిచేయిస్తున్నారని చెప్పారు. డిప్యుటేషన్ల పేరుతో ఉపాధ్యాయులను, అటూ ఇటూ మారుస్తూ అనేక బోధనేతర కార్యక్రమాలను ఉపాధ్యాయుల నెత్తన రుద్ది చివరికి ఉపాధ్యాయులు సక్రమంగా పనిచేయట్లేదని సస్పెండ్

2లో

బాధ్యతలు చేపడుతున్న సుధాకర్‌రెడ్డి

మిర్చి యార్డు నూతన చైర్మన్‌గా సుధాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు మిర్చి యార్డు చైర్మన్‌గా మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేయడంతో యార్డు కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు చైర్మన్‌గా ఉన్న చంద్రగిరి ఏసురత్నం ఎమ్మెల్సీగా ఎంపిక కావడంతో గురువారం రాజీనామా చేయగా ఏర్పడిన ఖాళీని ఇప్పటి వరకూ వైస్ చైర్మన్‌గా ఉన్న సుధాకర్‌రెడ్డితో భర్తీ చేశారు. పాలకవర్గాన్ని ఏడాది కాలపరిమితితో నియమించామని, ఏసురత్నం రాజీనామాతో ఏర్పడిన ఖాళీని సుధాకర్‌రెడ్డితో భర్తీ చేస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వులతో పేర్కొంది. మే నెల వరకు ఈ కమిటీ కాలపరిమితి ఉన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి.

ఉద్యోగులు, ఉపాధ్యాయులపై
వేధింపులు ఆపండి

- సంఘాల నాయకులతో చర్చించి సమస్యలు పరిష్కరించండి
- సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

ఉద్యోగులు, ఉపాధ్యాయులపై రాష్ట్ర ప్రభుత్వం వేధింపులు ఆపాలని, వారి సమస్యలపై సంఘాల నాయకులను చర్చలకు ఆహ్వానించి సమస్యలు పరిష్కరించాలని సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు పాశం రామారావు, జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులపై వేధింపులకు వ్యతిరేకంగా శుక్రవారం గుంటూరు శంకర్ విలాస్ సెంటర్‌లో సిపియం, సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమానికి సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ అధ్యక్షత వహించగా రామారావు, అజయ్‌కుమార్ మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే సిపిఎస్ రద్దు చేస్తామని, పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరిస్తామని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని వైసిపి వాగ్దానం చేసిందని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు మొండి చెయ్యి చూపిందని, సమస్యల పరిష్కారానికి ఆందోళన చేస్తున్న ఉద్యోగులపై నిర్బంధకాండను ప్రయోగిస్తోందని విమర్శించారు. సకాలంలో జీతాలు చెల్లించడం లేదని, ముఖహాజరు, యాప్‌ల పేరుతో ఉద్యోగులను భయాందోళన, మానసిక వత్తిడికి గురిచేస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఉపాధ్యాయ నియోజకవర్గాలలో ప్రతినిధులను ఎన్నుకోవటం, వారి గెలుపునకు కృషి చేయడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వారికి నోటీసులు ఇవ్వటం అంటే ఈ హక్కును కాలరాయడమేనని చెప్పారు. జీవో 1 పేరుతో

2లో

నిరసన తెలియజేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు, కార్యకర్తలు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

జిజిహెచ్‌లో ఖాళీలను భర్తీ చేయండి

కలెక్టర్ ఆదేశం - సిబ్బంది పనితీరుపై ఆగ్రహం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో ఖాళీ పోస్టులను ఈ నెలాఖరుకు భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ (హెచ్‌డిఎస్) చైర్మన్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. హెచ్‌డిఎస్ సమావేశం ఆస్పత్రిలోని శుశృత హాలులో సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ సర్జరీ, న్యూరో సర్జరీ విభాగాలు బాగా పని చేస్తున్నట్లు అభినందించారు. ఆసత్రికి క్యాత్‌లాబ్ సర్వీసెస్ ప్రైవేట్ ఏజెన్సీ ఇవ్వాల్సిన రూ.49 లక్షల ఫెసిలిటీ ఛార్జి, కరెంటు బిల్లు ఇంకా ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. వారికి నోటీసులు ఇవ్వాలన్నారు. కమర్షియల్ క్యాంటిన్, సైకిల్ స్టాండ్‌కు టెండర్లు పిలవాలని సూచించారు. వైద్యారోగ్య శాఖలో సరిగా పని చేయని సిబ్బందిని దారిలో

2లో

ప్రజా ప్రతినిధుల ఎదుట పెన్షనర్ల గోడు

8 లో

ఇళ్ల లబ్ధిదారుల్లో భయం

సగం ఇళ్లకైనా తవ్వని పునాదులు

వ్యకాస పరిశీలనలో వెల్లడి

4 లో

యువకుడి గొంతు కోసి పరారీ

ప్రజాశక్తి-తెనాలి

గుర్తుతెలియని దుండగులు యువ కుని గొంతు కోసి పరారయ్యారు. స్థానికులు యువకుడిని ఆసుపత్రికి తరలించగా అతని పిరిస్థితి విషమంగా ఉండడంతో విజయవాడకు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. స్థానిక నాజరుపేటకు చెందిన పురం గణేష్‌బాబు ఇంట్లో ఉండగా పని ఉందంటూ బయటకు పిలిచిన గుర్తు తెలియని వ్యక్తులు అతనిని సమీపంలోని ఇస్కాన్ టెంపుల్ వద్దకు తీసుకెళ్లి గొంతు కోశారు. ఆపై బైక్‌పై ఎక్కించుకుని తీసుకెళ్లే ప్రయత్నం చేయగా గణేష్ తప్పించుకుని స్థానికుల సాయంతో ఆసుపత్రిలో చేరాడు. ఘటనా స్థలిని పోలీసులు పరిశీలించి వివరాలు సేకరించారు. వివాహేతర సంబంధం నేపథ్యంలో దాడి జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఘటన జరిగిన పరిధి ఏ పోలీస్‌స్టేషన్ పరిధిలోనిది అనేది ఇంకా నిర్ధారణ కాలేదు. అది నిర్ణయించిన తర్వాత కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

అసలు కారణాలను వదిలేసి కక్షసాధింపా?

(మొదటి పేజీ తరువాయి)

చేయటం సరికాదని అన్నారు. విద్యా వ్యతిరేక విధా నాలపై ప్రశ్నిస్తున్నందుకు, జీతాలు, బకాయిలు చెల్లించాలని ఉద్యమాలు చేస్తున్నారనే కక్షతో ఈ విధమైన చర్యలు చేస్తు న్నారని మండిపడ్డారు. ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారని, వారిని అభినందించాల్సిందిపోయి, భయ భ్రాంతులకు గుచి చేయటం ఆపాలని కోరారు. లేకుంటే ఉద్య మాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా సహాధ్య క్షులు జి.వెంకటేశ్వర్లు, ఎఎల్ శివపార్వతి, జిల్లా కార్యదర్శులు సిహెచ్.ఆదినారాయణ, కె.సాంబశివరావు, ఎమ్‌డి. షకీలా బేగం, ఎం.గురుబ్రహ్మం, కె.రంగారావు, కోటిరెడ్డి, బి.ప్రసాద్, కె.ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

వేధింపులు ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులు, ఇతర ఉద్యమకారులపైన, ప్రతిపక్షాలపై నిర్బంధం ప్రయోగించడం రాజ్యాంగ విరుద్ధమైన చర్య అని, దీనిని మానుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు వారి సమస్యల పరి ష్కారానికి ఈ నెల 13 నుండి జరుపతలపెట్టిన సమ్మెకు సిపి ఎం, సిపిఐలు సంపూర్ణ మద్దతును ఇస్తున్నట్లు ప్రకటిం చారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి, ఎం. రవి, నాయకులు కె.కమలాకర్, బి.వెంకటేశ్వర్లు, డి.రమేష్, బి. ముత్యాలరావు, ఎల్.అరుణ, ఎన్.శివాజి, సిపిఐ నగర కార్య దర్శి కె.మాల్యాద్రి, నాయకులు ఎ.అరుణ్‌కుమార్, వలి, నాసర్‌జీ, జె.చైతన్య పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో ఖాళీలను భర్తీ చేయండి

(మొదటి పేజీ తరువాయి)

పెట్టామని, జిజిహెచ్‌లోనూ అదే చర్యలు తీసుకుంటా మని సిబ్బంది పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులకు ఆరోగ్యశ్రీని వర్తింపజేస్తే ఆస్పత్రి అభివృద్ధికి నిధులతోపాటు రోగులకూ ఆర్థిక సాయం అందుతుందని చెప్పారు. దీనిపై విభాగాధిపతులు వారానికోసారి సమావేశమవ్వాలని సూచించారు. రోగుల సహాయకుల కోసం నిర్మిస్తున్న భవ నాలను త్వరగా పూర్తి చేయాలని, ఇబ్బందులేమైనా ఉంటే పరి ష్కరిస్తామని చెప్పారు. ఆసుపత్రిలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ కోసం డిఎంఇకు రూ.రెండు కోట్ల ప్రతిపాదనలు పంపి నట్లు ఇంజినీరింగ్ అధికారులు కలెక్టర్ దృష్టికి తేగా, రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో ప్రజా మరుగుదొడ్లను త్వరలోనే పూర్తి చేస్తామని సూపరింటెండెంట్ వివరించారు. హెచ్‌డిఎస్ వైస్ చైర్మన్ అయిన తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా మాట్లా డుతూ ఆరోగ్యశ్రీ విభాగ సిబ్బందికి జీతాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వారికి సర్వీస్ సర్టిఫికెట్‌లు కూడా ఇవ్వ డం లేదని ఆరోపణలు వస్తున్నాయని, వీటిని పరిష్కరిం చాలని కోరారు. ఎంఆర్ఐ నిర్వహించే ప్రైవేట్ ఏజెన్సీ రూ.1.25 కోట్ల బకాయిలు ఎందుకు చెల్లించలేక పోయారని అడిగారు. అనేక వార్డుల్లో కనీస సదుపాయాలు లేవని, వాటి కల్పనకు చర్యలు చేపట్టాలని కోరారు. తొలుత నిర్మాణంలో ఉన్న ఎంసిహెచ్‌ను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు.

రోడ్డుపై కొలకలూరు సర్పంచ్ నిరసన

రోడ్డు వివాదంలో కొందరు డాడి చేశారని ఆరోపణ

ప్రజాశక్తి-తెనాలి

రోడ్డుపై బైఠాయించిన సర్పంచ్‌తో మాట్లాడుతున్న పోలీసులు

గ్రామంలో రోడ్డు విషయంలో జోక్యం చేసుకుని తనపై దండోరా నాయ కుడు దాడికి చేశాడంటూ సర్పంచ్ రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. రూర ల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రూరల్ గ్రామం కొలకలూరు సర్పంచ్ డాక్టర్ చొప్పర ప్రీతి శుక్రవారం రాత్రి గ్రామ కూడలిలో రోడ్డుపై బాఠియించి నిరసన తెలిపారు. గ్రామంలో రోడ్డుకు సంబందించి సర్పంచ్ బంధువులకు, గ్రామంలోని దండోరా నాయకుడు పొన్నె కంటి రమేష్ బంధువుల మధ్య చర్చలు జరుగుతున్నాయి. దీనిపై రమేష్ జోక్యం చేసుకుని సంబంధిత స్థలం వద్ద సర్పం చ్‌తో మాట్లాడే క్రమంలో ఇరువురి మధ్య వాదోపవాదాలు తీవ్రస్థాయికి చేరాయి. పరస్పరం నెట్టుకున్నారు. దీంతో మన స్తాపానికి గురైన సర్పంచ్ తన కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ కూడలిలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. తనపై రమేష్ దాడికి పాల్పడ్డాడని అరో పించారు. సర్పంచ్‌కే గ్రామంలో రక్షణ లేకుండా పోయిందని ఆమె కన్నీటి పర్యం తమయ్యారు. రమేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఘటనాస్థలానికి చేరుకున్న ఎస్ఐ ప్రసన్న కుమార్ రోడ్డుపై బైఠాయించి ప్రజలకు అసౌకర్యం కలిగించొద్దని, స్టేషన్‌కు వచ్చి పిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటా మన్నారు. దీంతో ఆమె అక్కడి నుంచి నేరుగా తెనాలి జిల్లా వైద్యశాలకు వెళ్ళి చికిత్స నిమిత్తం చేరారు. దీనిపై ఎస్ఐ వివ రణ కోరగా గ్రామంలో సర్పంచ్ ప్రీతి, రమేష్ మధ్య గొడవ జరిగిన మాట వాస్తవమేనని, విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సర్పంచ్ ప్రీతి మాట్లాడుతూ పోలీసులు సమక్షంలోనే గొడవ జరిగిందన్నారు. తనపై రమేష్ దాడికి పాల్పడ్డాడని, అయినా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని ఆరోపించారు. అలాంటప్పుడు స్టేషన్‌లో న్యాయం ఎలా జరగుతుందన్నారు. తన చేతికి గాయం కావటంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరానని, పోలీసులకు పిర్యాదు చేస్తాన నని చెప్పారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-నరసరావుపేట

పెన్షనర్స్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ సంఘం ఆధ్వర్యంలో రెండో రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా అసోసియేషన్ కార్యాలయంలో నిరసన తెలిపి అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ మానం సుబ్బారావు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కషి చేయాలన్నారు. 11వ పి ఆర్ సి అరియర్లు వెంటనే చెల్లించాలని, 11వ పిఆర్సి లో ఉన్న పలు పద్ధతులు సవరణకు అనామలీస్ కమిటీ ఏర్పాటు చేయాలని, పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్లులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల 1వ తేదీన పెన్షన్ జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆదియ్య, ట్రెజరర్ గుమ్మడి రాఘవయ్య, జాయింట్ సెక్రెటరీ పచ్చల నాగభూషణం, అంబటి మాధవరెడ్డి, సీతారామయ్య, ఖాసీం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారావును సన్మానించిన అరవిందబాబు

ప్రజాశక్తి- నరసరావుపేట

ఉత్తమ సేవ నంది అవార్డు అందుకున్న విభిన్న ప్రతిభావంతులు ఏనుగంటి వెంకట కృష్ణారావును నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అభినందించారు. విజయవాడ మహిళా వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్,వాసవి క్లబ్ సూపర్ స్టార్ విద్యాధరపురం సంయుక్త ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖులకు విశిష్ట సేవానంది 2023 పురస్కారాన్ని విజయవాడలో అందజేశారు. నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం తుంగపాడు గ్రామానికి చెందిన ఆయన ఈ అవార్డు అందుకున్నారు. చదలవాడ మాట్లాడుతూ చిన్న వయసులోనే కరెంట్ షాక్ వల్ల రెండు కాళ్లు ఒక చేయి కోల్పోయిన యేనుగంటి వెంకట కష్ణారావు ఆత్మ విశ్వాసంతో జీవనం సాగిస్తూ, సాటి వికలాంగుల్లో మనోధైర్యాన్ని నింపుతూ వారికి తోడ్పాటు అందిస్తున్నారన్నారు.

సచివాలయాల్లో ఖాళీలు

(మొదటి పేజీ తరువాయి)

ఎంపిక అయి ఉద్యోగాల్లో చేరారు. గ్రామ, వార్డు సచివాల యాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారికి క్రమంగా రాజకీయ వత్తిడిలు, ఆయా శాఖల నుంచి అధికారుల వేధింపులు పెరి గాయనే విమర్శలున్నాయి. కొన్ని శాఖల వారు సచివాలయాల ఉద్యోగు లకు పనివిధానం నేర్పకుండా ఎవరి వద్ద ఎంత సొమ్ములు వసూలు చేయా లో అధికారులు సూచిస్తుండటంతో సచివాలయాల ఉద్యోగులు కొంత మంది ఇబ్బందికి గురయ్యారు. ఈ నేప థ్యంలో ఆయా శాఖల అధి కారులు చేసే తప్పులకు సచివాల యాల ఉద్యోగులు సస్పెండ్ అయిన ఘటనలు జిల్లాలో అనేక ప్రాంతాల్లో జరిగాయి. ప్రధానంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగంలో నెలకొన్న అవినీతి అక్రమాల వల్ల కొంత మంది ఉద్యోగాలకు దూరమయ్యారు. మరి కొంత మంది సస్పెండ్ అయ్యారు. రెవెన్యూ శాఖలో విఆర్‌వోల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. తహాశీల్దార్ల సూచనల మేరకు తప్పులు చేసిన గ్రామ సచివాలయాల వీఆర్‌వోలు కొంత మంది సస్పెన్షన్‌కు గుర య్యారు. వేర్వేరు కారణాల వల్ల ఏర్పడుతున్న ఖాళీల భర్తీపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదు. దీంతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులపైనే అదనపు భారం పడుతోంది.

ఇంటి పన్ను 73 శాతం వసూలు

ప్రజాశక్తి - రెంటచింతల

మేజర్ పంచాయతీ అయినా రెంటచింతలలో 73% ఇంటి పన్ను వసూలు చేశామని మిగిలిన బకాయిలు నెలాఖరుకు పూర్తి చేస్తామని పంచాయతీ కార్యదర్శి జి కోటేశ్వరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు మొత్తం రూపాయలు 47,74,245 కాగా అందులో పాత బకాయిలు 10,82,657 రూపాయలు ఉందన్నారు పన్ను వసూలు పై ప్రత్యేక దష్టి సారించామన్నారు గ్రామంలో ప్రజలంతా సకా లంలో ఇంటి పనులు చెల్లించి తమ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 205/2019

బిట్వీన్
Adusumalli Lakshmi Parvathi .... వాది
ఎదిరి
Chandu Samrajyam (died) and others
... ప్రతివాదులు

To,
D2 : Chandu Prasada Rao,
S/o Late Veeraiah
D3 : Chandu Harish KUmar,
S/o prasada Rao
D4 : Chandu Anusha, D/o Prasada Rao,
All are R/o Chakrayapalem Village, Kollipara Mandal, Guntur District.

పై నెంబరు దావాలో Neet Copy of plaint నిమిత్తం మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 15-3-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా: 15-3-2023

శ్రీ గ్రంధి జయరామకృష్ణ,
వాది తరఫు అడ్వకేట్, తెనాలి.
సెల్ : 94409 89840.

జగ్గడిగుంటపాలెం గ్రామపంచాయితీ కార్యాలయం

తెనాలి మండలం, గుంటూరు జిల్లా.

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. **15/2023** **తేది:- 10-03-2023**

గుంటూరుజిల్లా, తెనాలి మండలం, జగ్గడిగుంటపాలెం గ్రామపంచాయితీకి ఈ దిగువ షెడ్యూల్‌లో చూపబడిన సామాన్లు సప్లయ్ చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ దిగువ సంతకం చేసిన వారిచే 15-03-2023 తేదీ బుధవారం ఉదయం 11.00 గం.లక వరకు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 1.00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు దాఖలు చేయువారు టెండరు ధరావత్తు చెల్లించి, రశీదు పొంది టెండరుకు జతపరచవలయును. ఇతర వివరములకు ఆఫీసు పనిచేయు వేళలందు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	సప్లయి చేయవలసిన సామాను వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1.	2023-24 సం॥నకు పబ్లిక్ హెల్త్ సామాన్లు సప్లయ్ చేయుట.	200-00
2.	2023-24 సం॥నకు మంచినీటి పంపుల విడి భాగములు సప్లయ్ చేయుట	200-00
3.	2023-24 సం॥నకు పి.డబ్ల్యు.ఎస్. సామాన్లు సప్లయ్ చేయుట.	200-00
4.	2023-24 సం॥నకు స్టేషనరీ సామాన్లు సప్లయ్ చేయుట	200-00
5.	2023-24 సం॥నకు గ్రామపంచాయతీ నందు పనిచేయు టెండరు సిబంది టెండర్లు	200-00

సం॥ ఎ.మారుతీవరప్రసాద్
పంచాయితీ కార్యదర్శి,
జగ్గడిగుంటపాలెం గ్రామపంచాయతీ

కంచర్లపాలెం గ్రామపంచాయితీ కార్యాలయం

తెనాలి మండలం, గుంటూరు జిల్లా.

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. **03/2023** **తేది:- 09-03-2023**

కంచర్లపాలెం గ్రామపంచాయితీ కార్యాలయంలో ఈ క్రింద తెలుపబడిన పనులను ది:- 01-04-2023 నుండి 31-03-2024 వరకు చేయుటకు సీల్డు టెండర్లు పిలువబడుచున్నవి. సదరు టెండర్లు ది:- 24-03-2023 మధ్యాహ్నం గం.2:00 ల వరకు ఈ క్రింది సంతకందారునిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదే రోజు సాయంత్రం గం:3:00 లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో తెరువబడును. సకాలంలో రాని టెండర్లు దరఖాస్తు లేని టెండర్లు స్వీకరించబడవు. ఇతర వివరములు ఈ కార్యాలయం పని వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	2023-24 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు
1.	2023-24 సంవత్సరమునకు ఈ గ్రామ పంచాయితీకి అవసరమైన PH సామానులు సప్లయి చేయుట (నాణ్యమైన క్వాలిటీ)	200-00
2.	2023-24 సంవత్సరమునకు ఈ గ్రామపంచాయితీకి అవసరమైన చేతి పంపు సామానులు సప్లయి చేయుట (నాణ్యమైన క్వాలిటీ)	200-00
3.	2023-24 సంవత్సరమునకు గ్రామ పంచాయితీకి అవసరమైన స్టేషనరీ సామానులు సప్లయి చేయుట (నాణ్యమైన క్వాలిటీ).	100-00
4.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయితీలో ది:01-04-2023 నుండి 31-03-2024 వరకు స్వీపర్లుగా పనిచేయుట మొత్తం పోస్టులు - 1.	50-00
5.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయితీలో ది: 01-04-2023 నుండి 31-03-2024 వరకు ఎలక్ట్రీషియన్ గా పనిచేయుట.	50-00

సం॥ శ్రీ.జె వినయబాబు,
పంచాయితీ కార్యదర్శి, కంచర్లపాలెం.

ద్విచక్ర వాహనాల చోరీ కేసుల్లో ఇద్దరు అరెస్టు

12 వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి- తెనాలి

ద్విచక్రవాహనాల చోరీ కేసుల్లో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. రూరల్ సర్కిల్ కార్యాలయంలో డిఎస్పి కే స్రవంతిరాయ్ వెల్లడించిన వివరాలు ప్రకారం. బాపట్లకు చెందిన సయ్యద్ ఖరీముద్దీన్ భాషా (20) ప్రస్తుతం తెనాలి బుర్రిపాలెం రోడ్డులో నివాసం ఉంటున్నాడు. మారిస్ పేటకు చెందిన బల్ల కోటేశ్వరరావు(23) ప్రస్తుతం ఎడ్ల లింగయ్య కాలనీలో నివాసం ఉంటున్నాడు. వీరిరువురూ, మరో మైనర్ బాలుడు ముగ్గురూ తాపీ పనికి వెళుతుంటారు. వ్యసనాలకు జలసాలకు అలవాటు పడిన వీరు ద్విచక్రవాహనాల అపహరణను ఆదాయం వనరుగా మార్చుకున్నారు. రెండేళ్ల నుంచి వరుసగా చోరీలకు పాల్పడుతున్నారు. వీరు ద్విచక్రవాహనాలను అపహరించి బుర్రిపాలెం రోడ్డులోని సమీపంలో ఉన్న దట్టమైన ముళ్ళపొదలో దాచి ఉంచారు. అయితే ద్విచక్రవాహనాల ఆపహరణపై రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదవడంతో అప్రమత్తమైన రూరల్ సిఐ కే. శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు నిందితుల కదలికలపై నిఘా ఉంచి, చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 8.70 లక్షల విలువైన 10 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు.కేసును ఛేదించిన సిఐ ఎస్ఐలతో పాటు హెచ్‌సి చలమారావు, పిసీలు శ్రీనివాసులు, రామ, రామకృష్ణ, నారాయణ బృందాన్ని డిఎస్ పి ప్రత్యేకంగా అభినందించారు.ఎవరివైనా ద్విచక్రవాహనాలు అపహరణకు గురైన నేపథ్యంలో బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి పోలీసుల అదుపులో ఉన్న వాహనాలను సరి చూసుకోవాలన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్ పి కె. స్రవంతిరాయ్

ద్విచక్రవాహన చోరీ కేసులో ఒకరు అరెస్టు

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

ఇంటి ముందు పార్కింగ్ చేసిన బైకులను టార్గెట్‌గా చేసుకొని చోరీలు చేస్తున్న ఓ యువకుడిని పొన్నూరు పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఈ నెల 6వ తేదీన భావనగర్ కాలనీకి చెందిన చుండూరు రవి తన పల్సర్ ద్విచక్రవాహనాన్ని ఇంటి ముందు పార్కు చేసి ఉదయాన్నే లేచి చూడగా కనబడకపోవడంతో పొన్నూరు టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అర్బన్ ఎస్ఐ షేక్ హసీం సిబ్బందితో దర్యాప్తు చేయగా శుక్రవారం పొన్నూరు శివారు మార్కెట్ యార్డ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న చుండూరు మండలం వలివేరు గ్రామానికి చెందిన ఖగ్గ ఆంజనేయులను అదుపులోనికి తీసుకొని విచారించగ ద్విచక్రవాహనాన్ని అపహరించినట్లు నిర్ధారించారు. అతని వద్ద నుండి రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్ఐ హసీం తెలిపారు.

దాడి కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-తాడేపల్లి: ఈ నెల 8వ తేదీ రాత్రి ప్రకాశం బ్యారేజ్‌పై నిద్రిస్తున్న ఇద్దరు వ్యక్తులపై దాడిచేసి గాయపరిచిన కేసులో నిందితులను శుక్రవారం అరెస్టు చేసి సిఐ శేషగిరిరావు మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడుకు చెందిన సుకుమార్, మోహన్ విజయవాడలో కేటరింగ్ పనులు చేస్తూ రాత్రి సమయంలో ప్రకాశం బ్యారేజ్‌పై నిద్రిస్తుంటారు. ఈ నెల 8వ తేదీ రాత్రి బ్యారేజ్‌పై నిద్రిస్తున్న వీరి దగ్గరకు రాజస్థాన్‌కు చెందిన రవీంద్ర అనే వ్యక్తి వచ్చి చేరాడు. నిద్రించేందుకు సుకుమార్, మోహన్‌లు వారి దుప్పట్లు సరిచేసుకుంటున్న సమయంలో రవీంద్రపై దుమ్ముపడటంతో దీంతో, సుకుమార్, మోహన్‌లు రవీంద్రతో గొడవపడ్డారు. రవీంద్ర తన బంధువులకు కబురు చేయగా, వేద సాయి నడిపే ఆటోలో వారు అక్కడికి చేరుకుని సుకుమార్, మోహన్‌లపై విచక్షణారహితంగా దాడి చేశారు. నిందితులు రవీంద్ర, భరత్, రతన్, అజిత్‌తో పాటు ఆటో డ్రైవర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

COURT NOTICE
IN THE COURT OF THE 1ST ADDL. JR. CIVIL JUDGE, TENALI.
O.S. 232/2015
I.A. 666/2018, I.A. 667/2018

Between :
T.Sree Ramaiah & another ... Plaintiffs
Vrs
Pasupuleti Subba Rao (died) 5 others
... Defendants

R4: పసుపులేటి కృష్ణ, డ్రైవర్, తండ్రి: లేటు సుబ్బారావు, ఆర్/ఓ, 16వ లైన్, డోర్ నెం. 6-16-21, అరండల్‌పేట, గుంటూరు.

పై నెంబరు దావాలో వాదులు మీ తండ్రిగారు జీవించి వుండ కాలమందు మీ తండ్రిగారిపై స్పెస్ఫిక్ ఫెర్ఫార్మెన్స్ ఆఫ్ కాంట్రాక్ట్ పై పై కోర్టులో వాదులు దావా దాఖలు చేయగా, అది విచారణకు వచ్చి వుండగా, మీ తండ్రిగారు ది. 16-05-2019న కాలం చేసి ఉన్నందున Respondents 2 to 4 లు అయిన మిమ్ములను వారసులుగా యీ దావాలో చేర్చు నిమిత్తం I.A. 666/2018, I.A. 667/2018 లను దాఖలు చేయగా, సదరు I.A. 666/2018, I.A. 667/2018 లలో మీకు పై కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపినను తెలిసికూడా తీసుకోనందున వాయిదా ది. 27-03-2023నకు వేసియున్నారు. సదరు వాయిదాకు ఉదయం 10-30 గం.లకు మీరుగానీ, మీ న్యాయవాది గారి ద్వారా హాజరు కాబడి మీ ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టు నందు తెలుపుకోగలరు. లేనియెడల మీ పరోక్షమున శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

వాయిదా: 27-03-2023

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేర)

తెనాలి
ది. -03-2023

ఇట్లు
వి.విశ్వేశ్వరశాస్త్రి,
వాదుల తరపు న్యాయవాది
తెనాలి. సెల్ : 7799300284.

కోర్టు నోటీసు
మహారాజశ్రీ నరసరావుపేట 13వ అదనపు జిల్లాజడ్జి గారి కోర్టులో
ఎం.వి.ఓ.పి. 8/2022

బిట్వీన్
నంబుల అనూష మరియు వగైరాలు ... పిటీషనర్లు
మరియు
శాఖమూరి కాళేశ్వరరావు మరియు ఇంకొకరు
... రెస్పాండెంట్లు

To,
R1 : శాఖమూరి కాళేశ్వరరావు, తండ్రి : సుబ్బారావు, ప్లాట్ నెం. 401, సన్‌రైజ్ టవర్, గార్లవారి వీధి, జెకెసి కాలేజి రోడ్డు, గుంటూరు.

పై నెంబరు MVOP లో మీకు కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక మీకు శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపించమని ఆర్డరు వేసివున్నారు. కనుక మీరు ఈ పేపరు ప్రకటన ద్వారా పంపిన నోటీసును తీసుకుని ది. 31-3-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేక మీ తరపున న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టువారి ముందు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచగలరు. లేనియెడల పై కేసును మీ పరోక్షమున విచారణ చేసి పరిష్కరించబడునని తెలియజేయడమైనది.

వాయిదా: 31-3-2023

చైకం చిన్నపరెడ్డి, ఎం.ఎ., బి.ఎల్.,
పిటీషనర్ల తరపు అడ్వకేటు,
నరసరావుపేట.
సెల్ : 94402 13554.

Court Notice
IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE::GUNTUR
O.S.No:730 / 2021

Between:
State Bank of India, RACPC, Guntur,
Rep.by its Manager-Recovery ..... Plaintiff
AND
Pathan Ahmed Khan & Another
... Defendants

To,
D-1: Pathan Ahmed Khan, S/o.Subhan Khan, R/o.#2-16/1,Bapatla and Bapatla JCJC,
D-2: Chittamsetty Rama Mohana Rao, S/o.Pitchaiah, R/o. Aravinda Apartments, 5/2.Chandramouli Nagar,Guntur.

పై నెంబరు దావా లో ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు/ సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:17-04-2023 న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:17-04-2023

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.
సెల్: 9849084816

మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు
ఓ.యస్.నెం. 51/2020

బిట్వీన్ :
ముత్తా రామారావు ... వాది
మరియు
కొనకండ్ల మల్లేశ్వరరావు ... ప్రతివాది
టు :
కొనకండ్ల మల్లేశ్వరరావు, తండ్రి: వెంకటేశ్వర్లు @ బంగారుకొండ, ఆర్/ఓ, డోర్ నెం. 15-71, నేతాజీనగర్, పిడుగురాళ్ళ టౌన్, మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాను వాది ప్రామిసరీ నోటు బాకీ రాబట్టుకొను నిమిత్తం మీపై దాఖలు చేసియున్నారు. సదరు దావాయందు మీ తాలూకు పిడుగురాళ్ళలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉన్న మీ అకౌంట్‌లోని నగదు రూ. 60,00,000/-ను జప్తు చేయమని పిటీషన్ నెం. ఐ.ఎ. 98/2022 దాఖలు చేయగా, సదరు దావా మరియు జప్తు పిటీషనుకు సంబంధించిన నోటీసులు శ్రీముఖులు పంపినను, మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొని యుండలేదు. కావున పైన తెలిపిన దావాలో మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీ కోర్టువారు ది. 16-03-2023వ తేదీన వాయిదా వేసియునానరు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీకు పరోక్షంగా తీర్మానించబడును.

కోర్టువారి అనుమతితో చిత్తగించవలెను.

వాయిదాతేది: 16-03-2023

ఉడతా కోటేశ్వరరావు,
వాది తరపు న్యాయవాది,
పిడుగురాళ్ళ.

NOTICE
IN THE COURT OF THE HON'BLE ADDL.SENIOR CIVIL JUDGE::NARASARAO PET
I.A.No:27/2021 in O.S.No:474/2017

Between:
1)Battula Parijathamma (Died)
2)Batttula Madhuri Deekshit,
3)Battula Tejaswi ....Petitioners/Plaintiffs
And
Battula Samba Siva Rao and Another
....Respondents/Defendants

To,
R-2/D-2: Battula Rama Rao,
S/o.Venkateswarlu, R/o.House No: 10-1174, Veluru(Vil),Chilakaluri Pet(Md), Guntur Dist., Presently Palnadu Dist.,

పై నెంబరు దావాలోని ఫైనల్ డిక్రీ ఐ.ఎ.నెం:27/2021 పిటీషనులో 2వ రెస్పాండెంట్/ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసు/ సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా,సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 28-03-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:28-03-2023

మన్నవ శ్రావణ్ కుమార్,
గోవిందు సుధా మాధురి
పిటీషనర్ల/వాదులు తరపు న్యాయవాది,
" అపరాజిత"4/19 బ్రాడీపేట,
గుంటూరు. సెల్:94402 60814

పబ్లిక్ నోటీసు
మహారాజశ్రీ గుంటూరు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
యస్.ఓ.పి.నెం. 04/2023

బిట్వీన్ :
1) బాపనపల్లి లక్ష్మీ శిరీష భర్త (లేటు) బాపనపల్లి సుదర్శనం, హిందు, వయస్సు 60 సం॥లు, డోర్ నెం. 20-8-32, సంగడిగుంట, గుంటూరుజిల్లా.
2) కూరపాటి వి.యస్.సౌజన్య, భర్త : నవీన్‌కుమార్, హిందు, వయస్సు 39 సం॥లు, డోర్ నెం. 16-4-48 5/7, పాత గుంటూరు, గుంటూరుజిల్లా.
3) బొమ్మిశెట్టి మృదుల, భర్త : బొమ్మిశెట్టి వెంకట నాగ నవీన్‌కుమార్, హిందు, వయస్సు 38 సం॥లు, ప్లాట్ నెం. 402, నిర్మల సదరన్, సి.బి.యం. కాంపౌండ్, షాపర్స్‌షాప్ ఎదురు, విఐపి రోడ్, విశాఖపట్నం.
4) పబ్బిశెట్టి అశ్వని, భర్త : పబ్బిశెట్టి దిలీప్ అభిషేక్, హిందు, వయస్సు 33 సం॥లు, డోర్ నెం. 5-93-22, అంబికా నిలయం, బ్రాడీపేట, 6/13 లైన్, గుంటూరుజిల్లా.
5) బాపనపల్లి ప్రవల్లిక తండ్రి (లేటు) సుదర్శనం, భర్త : అన్నవరపు దుర్గావీర రాఘవ, హిందు, వయస్సు 29 సం॥లు, డోర్ నెం. 20-8-32, సంగడిగుంట, గుంటూరుజిల్లా ... పిటీషనర్స్
మరియు
నిల్ ... ప్రతివాదులు

దివంగత బాపనపల్లి సుదర్శనం గారు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (160) చంబల్ ఫెర్టిలైజర్స్‌అండ్ కెమికల్ లిమిటెడ్ (1000), ఫ్రాంకిలిన్ టెంపుల్ ఇండియా ప్రైమాఫండ్ (4441) టి.యం.బి (1503) లుగా కొన్ని షేర్స్‌ను ఫోలియో నెంబర్లు - 063854221, ఇ 0032672 (సిబి), 13863251, 00021413 లుగా గల, షేర్ అమౌంట్ రు.14,95,623.77/-ను క్లెయిమ్ చేయుటకు పిటీషనర్లు 1 నుండి 5 వారలు దివంగత బాపనపల్లి సుదర్శనం గారికి చట్టబద్ధమైన వారసులు అయినారు. ఇందలి రెండు నుండి 5వ వారలు ఇందలి 1వ వారికి హక్కు వదులు కొనుచున్నారు. వారసత్వ ధృవీకరణ పత్రమును కోర్టు నుండి పొందుటకు పిటీషను దాఖలు చేసినారు. సదరు పత్రమును పొందుటపై ఇతరులెవరికైన ఎట్టి అభ్యంతరములు వున్న యెడల ది. 04-04-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, వారి న్యాయవాది ద్వారా గానీ హాజరై అభ్యంతరములు తెలియజేయగలరు. లేనియెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది: 4-4-2023

ఇట్లు
మాడుగుల హనుమంత్,
పిటీషనరు తరపు న్యాయవాది,
చిట్టినగర్, విజయవాడ-1.
సెల్ : 8121112333

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు అయిన పల్నాడుజిల్లా, సత్తెనపల్లి మండలం, సత్తెనపల్లి పట్టణానికి చెందిన ది.గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, సత్తెనపల్లి బ్రాంచి రిప్రజెంటెడ్ బై బ్రాంచి మేనేజర్ నుండి సమాచారం పొంది యిందుమూలంగా తెలియజేయునది ఏమనగా,

ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తి నన్నెబోయిన ఏడుకొండలు, తండ్రి అప్పారావు గారిదనీన్నీ, సదరు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని నన్నెబోయిన శ్రీరాములు తండ్రి యల్లమంద గారు రెండు దస్తావేజుల ద్వారా పొందియున్నారనిన్నీ, మొదటిది విక్రయ దస్తావేజు గంజి తిరుపతమ్మ, భర్త సుబ్బయ్యగారి ద్వారా ది.09-03-1962వ తేదీన దస్తావేజు నెంబర్ 273/1962గా సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు రిజిష్టర్ కాబడినదనీన్నీ, రెండవ దస్తావేజు గంజి సైదులు, తండ్రి పేరయ్య ద్వారా ది.11-05-1970వ తేదీన దస్తావేజు నెంబర్ 681/1970 సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు రిజిష్టర్ కాబడినదనిన్నీ, అనంతరం సదరు నన్నెబోయిన శ్రీరాములు, తండ్రి యల్లమంద చనిపోయినారనీన్నీ, సదరు నన్నెబోయిన శ్రీరాములుకు నన్నెబోయిన అప్పారావు మాత్రమే ముఖ్యవారసులు అయివున్నారనీన్నీ, అనంతరం నన్నెబోయిన అప్పారావు, తండ్రి శ్రీరాములు సదరు ఈ దిగువ షెడ్యూల్ దాఖలాస్థిరాస్తిని ది.07-11-2008వ తేదీన నన్నెబోయిన ఏడుకొండలుకు దఖలు దస్తావేజు రిజిష్టర్ నెంబర్ 6211/2008గా సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు రిజిస్ట్రార్ చేసియున్నారనిన్నీ, సదరు దఖలు దస్తావేజును నన్నెబోయిన ఏడుకొండలు అంగీకరించడమే కాక ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని స్వాధీనపరచుకొని ఎటువంటి ఆటంకం లేకుండా అనుభవిస్తున్నారనీన్నీ, సదరు నన్నెబోయిన ఏడుకొండలు గారు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తి మీద లోన్ కావాలని నా క్లయింటు అయిన బ్యాంకును కలిసి అడుగగా, అందుకు నా క్లయింటు అయిన బ్యాంకు సదరు నన్నెబోయిన ఏడుకొండలుకి సంబంధించిన ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తికి లోన్ పత్రాలు తయారు చేయుటకు ముందు ఈ దిగువ షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైన ఎటువంటి అభ్యంతరములుగానీ, ఏమైనా క్లయిమ్‌లుగానీ వున్న యెడల నా క్లయింటు అయిన బ్యాంకుకు గానీ, లేదా నాకుగాని ఏడు (7) రోజుల లోపు స్వయంగా గానీ, లేక న్యాయవాది ద్వారా గాని తెలియజేయవలసినదిగా తెలియపరచడమైనది. లేనిచో ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిపై ఎటువంటి అభ్యంతరాలు లేవనీ నిర్ణయించి సదరు ఆస్తి నిస్పృక్షితమైనదిగా భావించి సదరు నన్నెబోయిన ఏడుకొండలు గారికి నా క్లయింటు లోన్ ఇవ్వబడుననీ ఇందుమూలంగా తెలియపరచడమైనది.

Description of Schedule Property

Palnadu District, Narasarao pet Registration District, Sattenapalli Sub-registrar office- Sattenapalli Municipal Area limits - Sattenapalli Mandal, - Sattenapalli Grama D.No.188- Out of an extent of Ac. 54-56 cents, 3rd ward, Near Door No. 21-3-16, Whichis an extent of Ac. 108 Sq. yards or 90.72 Sq. meters vacant site bounded by :
East : Site Belongs to Ganji Venkateswarlu of 36 feet,
South : Way (Galli Bazaar) of 27 Feet,
West : Site Belongs to Shaik Mabu of 36 feet,
North : House Belongs to Shaik Nabi Rasoolla of 27 Feet,
With in the above boundaries an extent of Ac. 108 Sq.yards of 90.72 Sq.meters vacant site.

నల్లిబోయిన ఆంజనేయులు,
న్యాయవాది, సత్తెనపల్లి.
పల్నాడుజిల్లా.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు అయిన పల్నాడుజిల్లా, సత్తెనపల్లి మండలం, సత్తెనపల్లి పట్టణానికి చెందిన ది.గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, సత్తెనపల్లి బ్రాంచి రిప్రజెంటెడ్ బై బ్రాంచి మేనేజర్ నుండి సమాచారం పొంది యిందుమూలంగా తెలియజేయునది ఏమనగా,

ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తి గారిదనీన్నీ, సదరు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తి గూడా కొండారెడ్డి గారు ది.19-11-1959వ తేదీన కొండవీటి ఆంజనేయులు వలన విక్రయం పొంది సదరు స్థిరాస్తిని సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు దస్తావేజు నెంబర్ 1901/1959గా రిజిష్టర్ కాబడినదనీన్నీ, అనంతరం సదరు గూడా కొండారెడ్డిగారు చనిపోయినారనీన్నీ, సదరు గూడా కొండారెడ్డి ముఖ్యవారసులు కొండారెడ్డిగారి స్థిర చరాస్తులు మూజువాణి భాగపంపిణీ చేసుకొనగా ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తి గూడా లక్ష్మిరెడ్డి గారికి వచ్చినదనీన్నీ, సదరు గూడా లక్ష్మిరెడ్డిగారు ది. 16-09-2004వ తేదీన ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని సత్తెనపల్లి వీరయ్య, తండ్రి నాగయ్య గారికి విక్రయించి సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు దస్తావేజు నెంబర్ 4395/2004గా రిజిష్టర్ జరిగియున్నదనీన్నీ, అనంతరం సదరు సత్తెనపల్లి వీరయ్య, తండ్రి నాగయ్య గారు ది. 29-01-2022వ తేదీన సత్తెనపల్లి అపరంజి, భర్త : సాంబశివరావుకు దఖలు దస్తావేజు వ్రాయించి సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు దస్తావేజు నెంబర్ 697/2022గా రిజిష్టర్ జరిపించియున్నారనీన్నీ, సదరు దఖలు దస్తావేజును సత్తెనపల్లి అపరంజి, భర్త సాంబశివరావు అంగీకరించడమే కాక ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని స్వాధీన పరచుకొని ఎటువంటి ఆటంకం లేకుండా అనుభవస్తున్నారనీన్నీ, సదరు సత్తెనపల్లి అపరంజి, సాంబశివరావు గారు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తి మీద లోన్ కావాలని నా క్లయింట్ అయిన బ్యాంకును కలిసి అడుగగా, అందుకు నా క్లయింటు అయిన బ్యాంకు సదరు సత్తెనపల్లి అపరంజికి సంబంధించిన ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తికి లోన్ పత్రాలు తయారు చేయుటకు ముందు ఈ దిగువ షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైన ఎటువంటి అభ్యంతరములుగానీ, ఏమైనా క్లయిమ్‌లుగానీ వున్న యెడల నా క్లయింటు అయిన బ్యాంకుకు గానీ, లేదా నాకుగాని ఏడు (7) రోజుల లోపు స్వయంగా గానీ, లేక న్యాయవాది ద్వారా గాని తెలియజేయవలసినదిగా తెలియపరచడమైనది. లేనిచో ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిపై ఎటువంటి అభ్యంతరాలు లేవనీ నిర్ణయించి సదరు ఆస్తి నిస్పృక్షితమైనదిగా భావించి సదరు సత్తెనపల్లి అపరంజి గారికి నా క్లయింటు లోన్ ఇవ్వబడుననీ ఇందుమూలంగా తెలియపరచడమైనది.

Description of Schedule Property

Palnadu District, Narasarao pet Registration District, Sattenapalli Sub-registrar office- Sattenapalli Municipal Area limits - Sattenapalli Mandal, - Sattenapalli Grama D.No. 215 - out of an extent of Ac. 3.07 Cents - nd ward - Door No. 3-3-20/A - Assessment No. 1027011121- which is an extent of Ac. 52 1/2 Sq. yards or 44.10 Sq.meters vacant site along with Ground and first floor R.C.c. Daba House bounded by
East : House Belongs to Sattenapalli Venkateswarlu and this item joint wall of 35 feet,
South : House belongs to Sangam Sivannarayana and this item joint wall of 13-6 feet,
West : site Belongs to Guda Anji Reddy of 35 feet
North : Municipal Bazaar of 13-6 Feet,
With in the above boundaries an extent of Ac. 52 1/2 Sq.yards of 44.10 Sq.meters vacant site ongwith ground and first floor R.C.C. Daba House.

నల్లిబోయిన ఆంజనేయులు,
న్యాయవాది, సత్తెనపల్లి.
పల్నాడుజిల్లా.

ఇళ్ల లబ్ధిదారుల్లో భయం

- సగం ఇళ్లకైనా తవ్వని పునాదులు
- వ్యకాస పరిశీలనలో వెల్లడి

ప్రజాశక్తి - క్రోసూరు

జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు ఒక్కొక్కరికీ ఆరు లక్షల రూపాయల చొప్పున ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి అను ముల లక్ష్మీశ్వరరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పీసపాడులోని జగనన్న కాలనీని శుక్రవారం ఆయన సందర్శించారు. కాల నీలో నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలించి, లబ్ధి దారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ పీసపాడులోని జగనన్న కాలనీలో సుమారు 80 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారని, అందులో సగం ఇళ్లకు కూడా పునాదులు తీయలేదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే డబ్బుతో ఇళ్లు పూర్తి కావని, అప్పుల పాలవుతాం అనే భయంతోనే చాలా మంది లబ్ధిదారులు నిర్మించుకునేందుకు ముందుకు రావడం లేదని చెప్పారు. ఇచ్చిన ఇంటి స్థలం రద్దు చేస్తారనే భయంతో కొందరు లబ్ధిదారులు ఆ ఇళ్ల నిర్మాణానికి పూనుకున్నారని అన్నారు.

పునాదులు తీసి శ్లాబ్‌ల వేసే వరకు వచ్చిన కొందరు లబ్ధిదారులతో ఆయన మాట్లా డారు. ప్రభుత్వం ఇచ్చే లక్షన్నం డబ్బుతో ఇల్లు పూర్తవుతుందా అని ఆయన ప్రశ్నిం చారు. ఇందుకు లబ్ధి దారులు బదులిస్తూ, ప్రభు త్వం ఇప్పటివరకు రూ.40 వేలు ఇచ్చిం దని, తమకు మరో మూడు లక్షల ఖర్చు అయిందని చెప్పారు. శ్లాబ్ వేయా లంటే మరో రెండు లక్షల రూపాయలు కావాలని పలువురు లబ్ధి దారులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఇప్పటికే రెండు లక్షల రూపాయలు అప్పు చేశామని, దాని వడ్డీలకే పెద్ద మొత్తం చెల్లించాల్సి వస్తోందని చెప్పారు. ప్రభుత్వం కనీసం వడ్డీ లేని రుణాలు ఇచ్చి, తమ ఇళ్లు పూర్తి చేసుకోవడానికి సహకరించాలని లబ్ధి దారులు కోరారు. జగనన్న కాలనీల సందర్శనలో లక్ష్మీశ్వరరెడ్డితో పాటు కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి టి.హనుమంతరావు, లబ్ధి దారులు జాన్‌పాల్, వి.వీర్లంకమ్మ, వి.శేషయ్య, పి.పద్మ, పి.విక్టో రియా, వై.స్వామినాథన్ పాల్గొన్నారు.

జగనన్న కాలనీ లబ్ధిదారులతో మాట్లాడుతున్న వ్యకాస పల్నాడు జిల్లా కార్యదర్శి లక్ష్మీశ్వర రెడ్డి

రూ.23 లక్షలతో మిట్టపాలెంలో ప్రభుత్వ పాఠశాల

ప్రజాశక్తి-అచ్చంపేట

మండలంలోని మిట్టపాలెంలో ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే నం బూరు శంకరరావు కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. పాఠశాల నిర్మాణానికి భూమి ఇచ్చిన మహిళలకు, అసైన్డ్ భూముల్లో భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పట్టాలను అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు-నేడు ద్వారా మంజూరైన నిధులు రూ.23 లక్షలతో మిట్టపాలెంలో పాఠశాల నిర్మిస్తున్నట్లు చెప్పారు. రెండు నెలల్లోనే దీని నిర్మాణం పూర్తి చేసి ప్రారం భోత్సవం కూడా చేస్తామన్నారు. అనం తరం చింతపల్లిలో వైసిపి నాయకుడు చింతగుంట్ల రామిరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎంపి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. తన గెలుపు వెనుక రామిరెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. అలాంటి వ్యక్తి లేని లోటు ఎవరూ పూడ్చ లేరని అన్నారు. ఎంపి మాట్లాడుతూ నాలుగు తరాలుగా రామిరెడ్డి కుటుంబం రాజకీయాల్లో ఉందని, అలాంటి వ్యక్తి ఆశ యాలను స్ఫూర్తిగా తీసుకొని పాటించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవు తుందన్నారు. జడ్పిటిసి తుమ్మ విజయ ప్రతాప్‌రెడ్డి, ఎం పిపి భూఖ్య రజినీ బాయి, కృష్ణా నాయక్, మండల కన్వీనర్ సిహెచ్. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

శంకుస్థాపన చేస్తున్న ఎంపి, ఎమ్మెల్యే

పాల దిగుబడి పెంపునకు పచ్చిగడ్డి

ప్రజాశక్తి-ఈపూరు

పశుపోషకులు పశుగ్రాసాలపై అవగాహ కలిగి ఉండాలని ఈపూరు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు పి.శ్రీనివాస మూర్తి అన్నారు. మండలంలోని ఇనిమెల్లలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు విజ్ఞానబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ పాల దిగుబడి పెరగడానికి పచ్చి గడ్డి మేపడం లాభదాయకమన్నారు. మూగజీవాల ఆరోగ్య పరిరక్షణ కోసం 108 అంబులెన్స్ తరహాలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంచార పశు వైద్య శాలలో పాడి రైతులకు మరిన్ని సేవలు అందజేస్తున్నామన్నారు. 1962 కు కాల్ చేసి ఉచిత అంబులెన్స్ సేవలు పొందవచ్చని సూచించారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న మేనేజర్

దీర్ఘకాలిక డిపాజిట్లపై అధిక వడ్డీ

ప్రజాశక్తి-నరసరావుపేట

దీర్ఘకాలిక డిపాజిట్లపై అధిక వడ్డీ రేట్లు చెల్లించనున్నట్లు ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ రాధేశ్యామ్ చెప్పారు. దీర్ఘకాలిక డిపా జిట్లపై వడ్డీ రేట్లు పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం బ్యాంక్ సిబ్బంది పట్టణంలో ర్యాలీ నిర్వ హించారు. ఈ సం దర్భంగా రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ భారతీయ స్టేట్ బ్యాంకు తమ ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తోందన్నారు. అమృత్ కలశ్ డిపాజిట్ స్కీమ్‌లో 400 రోజులకు సాధారణ ఖాతాదారులకు 7.10 శాతం, సీనియర్ సిటిజన్‌లకు 7.60 శాతం వడ్డీ చెల్లించ నున్నట్లు పేర్కొన్నారు. సర్వోత్తమ్ డిపాజిట్ స్కీమ్‌లో ఏడాది, రెండేళ్లకు డిపాజిట్ చేయవచ్చని, సాధారణ ఖాతాదారులకు 7.40 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.90 శాతం అత్యధిక వడ్డీ వర్తిస్తుందని వివ రించారు. ర్యాలీలో నరసరావు పేట బ్రాంచ్ సిబ్బంది, రీజనల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రం విధానాలతో వ్యవసాయ రంగం నష్టాలపాలు

ప్రజాశక్తి - రొంపిచర్ల

కార్పొరేట్ సంస్థల బారి నుంచి వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడానికి ఉపాధిని నిలబెట్టడానికి వచ్చే నెల 5న దేశ రాజధాని ఢిల్లీలో లక్షలాది మందితో నిర్వహించనున్న ర్యాలీని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి అనుముల లక్ష్మీశ్వరరెడ్డి పిలుపు నిచ్చారు. చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని సంతగుడి పాడులో శుక్రవారం కరపత్రాలు పంపిణీ, ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలతో వ్యవసాయ రంగం నష్టాల పాలవుతోందని, పెట్టుబడులు పెరిగిపోవడంతో సాగు చేసేందుకు కౌలు రైతులు ముందుకు రావడంలేదన్నారు. పల్నాడు జిల్లాలో లక్షల ఎకరాల సాగు భూమి పడావుగా మారిందని, ఒక్క సంతగుడిపాడులో ఈ ఏడాది 500 ఎకరాల సాగు భూమి బీడుగా మారిందని తెలిపారు. వ్యవసాయం గిట్టుబాటు అయితే ఈ రంగంలో ఉపాధి నిలబడదని అన్నారు. వ్యవసాయాన్ని రక్షించుకోవ డానికి కేరళ తరహాలో మద్దతు ధరల రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘం ఆధ్వర్యంలో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా 5న ఢిల్లీలో లక్ష లాది మందితో ప్రజా ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మోడీ అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా, వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడం కోసం జరిగే ఈ ఉద్యమంలో రైతులు, కార్మికులు ఐక్యంగా పోరాడాలన్నారు.

'చలో ఢిల్లీ'కి మండలంలోని కార్మికులు, రైతులు సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బి.బాలకోటయ్య, ఎన్. వెంకటేశ్వరరాజు, ఎ.శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ' జయప్రదం కోరుతూ సంతగుడిపాడులో కరపత్రాలతో ప్రచారం చేస్తున్న వ్యకాస నాయకులు

మహిళలూ.. హక్కుల కోసం పోరాడండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళల అంతా తమ హక్కు ల కోసం పోరాడాలని ఐద్వా పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి రజిని పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం శుక్రవారం స్థానిక కొత్తపేటలోని మహాలక్ష్మి చెట్టు వద్ద నిర్వహించిన సదస్సుకు పి.శివ అధ్యక్షత వహించారు. రజిని తన ప్రసం గాన్ని కొనసాగిస్తూ బట్టల మిల్లుల్లో పని చేసే కార్మికులు ఎనిమిది గంటల పని విధానం కోసం, వేతనాలు పెంచాలని, మెరుగైన వైద్యం కోసం అనేక పోరా టాలు చేసి ఫలితం సాధించారని అన్నారు. ఫలితంగానే ఈరోజు మనం ఈ మాత్రమైనా జీవించ గలుగుతున్నామన్నారు. బాల్య వివాహాలు రద్దు చేయాలని అబ్బాయితో పాటు అమ్మాయిని కూడా సమానంగా చూడాలని చదివించాలని అన్నారు. టౌన్ ఉపాధ్యక్షురాలు ధరణికోట విమల మాటాడుతూ మహిళల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు, మహిళా దినోత్సవాన్ని ఒక పండుగ లాగా నిర్వ హిస్తున్నారని విమర్శించారు. పట్టణ కార్యదర్శి గద్దె ఉమశ్రీ మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు బాని సలై విచక్షణ, జ్ఞానం కోల్పోతున్నారని, చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. ప్రేమ పేరుతో అమ్మాయిలపై అత్యాచారాలు, హత్యలు జరుగు తున్నాయన్నారు. అత్యాచారానికి గురైన మహిళలను విచారణ పేరుతో జాప్యం చేస్తున్నారని, దోషులకు శిక్షలు పడకుండా బజారులో మహా రాజులలా తిరుగుతున్నారని విమ ర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు నింది తులకు కఠినంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అనుముల వీర బ్రహ్మం ప్రసంగిచారు. మహిళలకు మ్యూజికల్ చైర్స్, బాల బాలికలకు లెమన్ స్పూన్, పెద్దవాళ్లకు బాలు విసరడం వంటి ఆటలు నిర్వహిం చారు. ఐద్వా నాయకులు వెంకా యమ్మ, వీరకుమారి, లక్ష్మి పవన, కృష్ణవేణ,షేక్ ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జి.ఉమశ్రీ

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా విలేకర్లు

భారతీయ తొలి ఉపాధ్యాయిని, మహిళాభ్యున్నతి కోసం విశేషంగా పాటుపడిన సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతిని శుక్రవారం పల్నాడు జిల్లాలోని పలుచోట్ల నిర్వహించారు. సావిత్రిబాయి పూలే విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించిరు. ఇందులో భాగంగా రెంటచింతల మండలం సత్రశాల టైల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు వద్ద విగ్రహానికి రెంటచింతల సర్పంచ్ పూజల పుష్పవతి రామయ్య పూలమాలలేశారు. విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధించాలని భావించి బాలికలకు విద్యాసంస్థలు నెలకొల్పి సాధికారత సాధించడమే లక్ష్యంగా సావిత్రిబాయి పూలే పని చేశారని కొనియాడారు. ఇంటర్నేషనల్ కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ సభ్యులు ఎన్.శ్రీనివాసరావు, గాదె లూర్దుమర్రెడ్డి, టైల్ పాండ్ ఎస్‌సి కె.వెంకటరమణ, డిఇ వి.నాగరాజు, ఇఇ గిరిబాబు, గురుమూర్తి, లలితాదేవి, సుజాత పాల్గొన్నారు. చిలకలూరిపేట పట్టణంలోని గడియారస్తంభం సెంటర్‌లో విగ్రహానికి మహాత్మ జ్యోతిరావు పూలే చైతన్య సేవా సంఘం ఆధ్వర్యంలో పూలమాలలేశారు. అధ్యక్షులు యు.భాస్కరరావు మాట్లాడారు. ఉపాధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు వి.పుల్లయ్య, కార్యదర్శి డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. అమరావతి మండలం మునుగోడు జెడ్‌పి పాఠశాలలో చిత్రపటానికి హెచ్.ఎం డాక్టర్ ఎ.శ్రీనివాసరెడ్డి పేరెంట్స్ కమిటీ చైర్మన్ సలావుద్దీన్, ఉపాధ్యాయులు పూలమాలలేసి నివాళులర్పించారు. మండలంలోని పలు పాఠశాలల్లోనూ సావిత్రిబాయి పూలే వర్ధంతి సభలు నిర్వహించారు. మండల కేంద్రమైన అచ్చంపేటలో అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమానికి బిసి సంఘం నాయకులు టి.ఆంజనేయులు అధ్యఓత వహించగా ముఖ్యఅతిథిగా అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, వైసిపి మండల అధ్యక్షులు చిలుకా చంద్రయ్య మాట్లాడారు. ఎస్.శ్రీను, ఎంపిపి బి.రజిని కృష్ణానాయక్, ఆర్.ఎలమంద, టి.చిన్నపరెడ్డి, కె.వీరబాబు, ఎస్.నరసింహారావు, జానీ, ఎం.వెంకటేష్ పాల్గొన్నారు.

సత్రశాల టైల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు వద్ద విగ్రహానికి నివాళులర్పిస్తున్న రెంటచింతల సర్పంచ్ పూజల పుష్పవతి తదితరులు

అచ్చంపేటలో..

అమరావతిలో..

సమాన పంపిణీతోనే సామాజిక న్యాయం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

సాంఘీక, రాజకీయ,ఆర్థిక వనరులను వ్యక్తులందరికీ సమానంగా పంపిణీ చేసినప్పుడే సామాజిక న్యాయం చేకూరుతుందని,ఈ సమన్యాయ పంపిణీ నిజమైన అర్హులకు అందించాల్సిన బాధ్యత నేటి పాలకులపై ఉందని వర్శిటీ రెక్టార్ ఆచార్య పి. వరప్రసాద్ మూర్తి అన్నారు. అచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎకనామిక్స్ విభాగం ఆధ్వర్యంలో 75 ఏళ్ల భారతీయ ఆర్థిక వ్యవస్థ–ఆర్థిక వృద్ధి మరియు పంపిణీ సమన్యాయం అంశంపై రెండు రోజుల యుజిసి జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. సదస్సు ముగింపు సభకు వర్సిటీ కళాశాల అభివృద్ధి మండలి (సిడిసి) డీన్, ఎకనామిక్స్ విభాగధిపతి, జాతీయ సదస్సు డైరెక్టర్ ఆచార్య కడిమి మధుబాబు అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య పి. వరప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రకారం సామాజిక న్యాయం అనేది మానవులందరి స్వేచ్ఛ,

వర్శిటీ రెక్టార్ ఆచార్య పి. వరప్రసాద్ మూర్తి సత్కరిస్తున్న అధ్యాపకులు

సమానత్వం మరియు సౌభ్రాతత్వంపై ఆధారపడి ఉంటుందని సూచించారు. సామాజిక న్యాయం అనేది సాంఘిక, రాజకీయ, ఆర్థిక వనరులు వ్యక్తులందరికీ సమానమైన పంపిణీని తెస్తుందని ఆయన అన్నారు. వివిధ విశ్వవిద్యాలయాలు, పరిశోధన కేంద్రాల అధ్యాపకులు, పరిశోధకులు నుండి150కు పైగా ప్రతిష్టాత్మక పరిశోధన పత్రాలు రావడం సంతోషదాయకమన్నారు. ప్రత్యేక అతిథి వర్సిటీ ఓఎస్‌డి ఆచార్య కే.సునీత మాట్లాడుతూ కోవిడ్ అనంతరం ఆందోళనకు గురి చేస్తున్న గుండె సంబంధిత వ్యాధులు, ప్రాణాంతక రోగమైన క్యాన్సర్ వంటి వాటిపై తగు జాగ్రత్త తీసుకోవాలన్నారు.అనంతరం సదస్సుకు హాజరైన వారికి సర్టిఫికెట్ల ప్రధాన కార్యక్రమం జరిగింది. అతిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎకనామిక్స్ విభాగ అధ్యాపకులు డాక్టర్ ఏ.బాలకృష్ణ, డాక్టర్ క్రీ. కిషోర్‌బాబు, డాక్టర్ కే.మహేంద్ర కుమార్, డాక్టర్ నంబూరు బాబు, డాక్టర్ పందిటి శ్యాంసన్ విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ పిఆర్‌కె ప్రసాద్, డాక్టర్ సత్యసుందరం, వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుండి అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘననివాళి

ప్రజాశక్తి -మంగళగిరి:సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం మంగళగిరి వైసిపి కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైయస్సార్‌సిపి చేనేత భాగం జిల్లా అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు. ఈ వైసిపినాయకురాలు సంకే సునీత పాల్గొన్నారు.

వేలగా శ్రీవల్లికి ప్రగతినారీ పురస్కారం

ప్రజాశక్తి- ప్రత్తిపాడు:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అక్షయ విద్యాలయం కరస్పాండెంట్ వేలగా శ్రీ వల్లికి ప్రగతి నారి శక్తి పురస్కారం లభించిందని అక్షయ విద్యలయం సిబ్బంది శుక్రవారం ఒక ప్రకటణలో తెలిపారు. శుక్రవారం గుంటూరులో ప్రగతి నారీ శక్తి పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ తరుపున వివిధ రంగాలలో ప్రతిభ చూపిన మరియు సమాజ సేవలో స్వచ్ఛందంగా పాలుపంచుకున్న మహిళలకు సుమారుగా 100 మందికి 8 రాష్ట్రాలలో ప్రగతి నారీ పురస్కారాల్ని అందించారు. అందులో బాగంగా ప్రత్తిపాడులోని అక్షయ విద్యాలం కరస్పాండెంట్ వెలగా శ్రీవల్లికి ఈ పురస్కారం లభించడం విశేషమని పాటశాలలోని ఉపాధ్యాయినీ ‘ఉపాధ్యాయులు విద్యార్దులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు బీసీల సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి:రాష్ట్రంలో వెనుకబడిన కులాల వారి అభ్యున్నతి కోసం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు బీసీల సదస్సు నిర్వహిం చనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన మహేష్ శుక్రవారం తెలిపారు. ఈ మేరకు గుంటూరు లోని జనసేన జిల్లా కార్యాలయంలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. బీసీల భవిష్యత్ కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు ప్రముఖులు ఈ సదస్సులో ఇచ్చే సూచనల ప్రకారం పవన్ కల్యాణ్ విధాన నిర్ణయాలు ప్రకటిస్తారని తెలిపారు. బీసీ సబ్‌ప్లాన్ అమలులో వైసిపి ప్రభుత్వం విఫలమైందని, 54 కార్పొరేషన్లు వల్ల బీసీలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. 54 మంది వైసిపి నాయకులకు చైర్మను పదవులు కట్టబెడితే బిసిలకు న్యాయం చేసినట్టా అని ప్రశ్నించారు.సమావేశంలో జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని పెన్షనర్ల వినతి

ప్రజాశక్తి -మంగళగిరి

పెన్షనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం మంగళగిరి పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావును కలిసి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పిఏకు వినతి పత్రం అందజేశారు. పెన్షనర్లకు ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు మేరకు 2018 సంవత్సరం జులై నుండి ఉన్న డిఆర్ అరియర్లు సత్వరమే చెల్లించాలని, 11వ పిఆర్సి అరియర్లు వెంటనే చెల్లించాలని, పిఆర్‌సిలో ఉన్న పలు అంశాలపై సవరణకు అనామలిస్ కమిటీ ఏర్పాటు చేయాలని, పెండింగ్లో ఉన్న మెడికల్ బిల్స్ తక్షణం చెల్లించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు వి గోపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి సత్యనారాయణ, కోశాధికారి పి కుమార్ స్వామి, నాయకులు బి వీరాంజనేయులు, టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి తెనాలి:రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పెన్షనర్స్ అసోసియేషన్ తెనాలి యూనిట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమారుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు మాచిరాజు రామకృష్ణమూర్తి మాట్లాడుతూ పెన్షనర్స్ ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఎమ్మెల్యేకు వివరించామన్నారు. పెన్షనర్స్‌కు చెల్లించాల్సిన డిఎ ఎరియర్స్, పిఆర్సి ఏరియర్స్, అదేవిధంగా 12వ పిఆర్సి అమలుకు కమిటీని వేయాలని, ప్రతినెల 1వ తేదీన పెన్షన్ చెల్లించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. అసోసియేషన్ కార్యదర్శి బొమ్మదేవర వెంకటేశ్వరరావు, కోశాధికారి బి హృదయ రాజు, ఉపాధ్యక్షులు బిఎల్ఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

ఘనంగా ఆమనగంటి శ్రీరాములు 102వ జయంతి

శ్రీరాముల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-గుంటూరు

ఆలిండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు ఆమనగంటి శ్రీరాములు 102వ జయంతి శుక్రవారం స్థానిక ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ హోమ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆమనగంటి శ్రీరాములు సేవలను కొనియాడారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంపై శ్రీరాములు ఒంటరి పోరాటం చేశారని, ఉద్యోగుల హక్కులను సాధించారని తెలియజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టిపల్లి సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ వ్యవస్థ గురించి తెలియని రోజుల్లో ఊరూర తిరిగి, వారి హక్కులను వివరించి ఉద్యోగ వ్యవస్థను కాపాడారని, రాష్ట్రంలోని ఉద్యోగులందర్నీ ఒకతాటిపైకి తీసుకొచ్చిన ఘనత ఆమనగంటి శ్రీరాములుకు దక్కుతుందని చెప్పారు. ఆయన స్ఫూర్తితో ప్రస్తుతం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్.నాగూర్ షరీఫ్, జిల్ల సంయుక్త కార్యదర్శి కెఎన్.సుకుమార్, హరిబాబు, మహిళా సంయుక్త కార్యదర్శి కె.శివజ్యోతి, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌పిఎస్ సూరి, సిహెచ్.కళ్యాణ్‌కుమార్ పాల్గొన్నారు.

దృఢమైన మనస్తత్వంతోనే విజయం సాధ్యం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

మానవతా దక్పథంతోనే మానసికోల్లాసం సాధ్యమని దృఢమైన మనస్తత్వంతోనే విజయం సాధించగలరని వర్శిటీ వీసీ రాజశేఖర్‌పట్టేటి అన్నారు. విశ్వవిద్యాలయంలోని మానసిక శాస్త్ర విభాగంలో జరుగుతున్న “ఛాలెంజెస్ అండ్ సైకాలజికల్ వెల్ బీయింగ్” అనే జాతీయ సదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. సంగీతం, నృత్యం, సాహిత్యం, వివిధ కళల అభ్యాసం ద్వారా యువత మానసిక ఆనందాన్ని శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని అది ఉల్లాసాన్ని ,ఉపాధిని, మంచి గౌరవాన్ని అందిస్తుందని తెలిపారుఈ సదస్సులో కీలకోపన్యాసకురాలిగా హాజరైన మరో విశిష్ట అతిథి డా. వై ఎస్ ఆర్.హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రాధికా రెడ్డి మాట్లాడుతూ మానసిక ప్రశాంతతే యువతకు విజయ సోపానం అని చిన్న చిన్న సమస్యలకు మనసుపై వత్తిడి పెంచుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఈఐ. ఎఫ్.చైర్ పర్సన్ డా.ఈద

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ రాజశేఖర్, తదితరులు

శ్యామ్యూల్ రెడ్డి, ఏఎన్‌యుతో ఎమ్ఓయు చేసుకున్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ప్రత్యేక విధుల అధికారి ఆచార్య కె.సునీత, డా.సంతానం, పాండిచ్చేరి యూనివర్సిటీ కి చెందిన వి. భరణి కాంత్, ఓయుకి చెందిన డా.కె స్వాతి, యోగి వేమన యూనివర్సిటీకి చెందిన డా.కె.లలిత, ప్రముఖ సైకాలజిస్ట్ విశేష్, ఎన్ ఆర్ఐకు చెందిన డా.ఫణి భూషణ్ డా.ఎమ్ వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

వార్షికోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ఘనంగా జెఎంజె మహిళా కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి- తెనాలి

క్రమశిక్షణతో కూడిన విద్యా బోధనకు జెయంజె విద్యాసంస్థలు శాశ్వత చిరునామాగా ఉన్నాయని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. స్థానిక జేఎంజే మహిళా కళాశాల 60వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం రాత్రి నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ థెరీసమ్మ అధ్యక్షతన జరిగిన వేడుకలలో తొలుత విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ మాట్లాడుతూ జేఎంజె విద్యాసంస్థలు ఎంతో అంకితభావంతో నడుస్తాయన్నారు. పేద విద్యార్థులకు ఆసరాగా విద్యాసంస్థలు ఉన్నాయన్నారు. సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలకు విద్యార్థినులు దూరంగా ఉండాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే దిశగా మంచి లక్ష్యాలను ఎంచుకొని విజయం సాధించాలన్నారు. పరీక్షలకు సిద్ధపడుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ షైనీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

రేపు ‘గీతరచనాదీపిక’ గ్రంథావిష్కరణ సభ

ప్రజాశక్తి-గుంటూరు

సాహితీ కళారత్న కొణతం నాగేశ్వరరావు రచించిన ‘గీత రచనాదీపిక’ గ్రంథావిష్కరణ సభ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక బ్రాడీపేట 2/7లోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు గుంటూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, ఎస్‌ఎం సుభాని ఒక ప్రకటనలో తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ గుజ్జర్లమూడీ కపాచారి గ్రంధాన్ని ఆవిష్కరిస్తారని, హిందూ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మేళం బాబురావు గ్రంథ స్వీకరణ చేస్తారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ హంస అవార్డు గ్రహీత డాక్టర్ భూసరపల్లి వెంకటేశ్వర్లు, నాటక ప్రయోక్త, నటశేఖర తుర్లపాటి రాధాకృష్ణమూర్తి పాల్గొంటారన్నారు. భాషా ప్రవీణ ఎం.కృష్ణ కిషోర్, సాహితీవేత్త కేజే.రమేష్ గ్రంథ సమీక్ష చేస్తారని, నగరంలోని సాహితీవేత్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

చెక్కును అందజేస్తున్న తహశీల్దార్ ఎం.లీలా

ఉన్నత చదువులకు ఆర్థిక చేయూత

ప్రజాశక్తి- ప్రత్తిపాడు

ఉన్నత చదువులకు ఆర్థిక చేయూతనందించడంలో రావిపాటివారిపాలెంలోని అంతోనీ విజయ చారిటబుల్ ట్రస్ట్ వారు ఎప్పుడు ముందు ఉంటారని ట్రస్ట్ చైర్మన్ ఆనంద్ కుమార్ అన్నారు. శుక్ర వారం తహశీల్దార్ కార్యలయంలో గుంటూరుకు చెందిన కూరపాటి కరుణాకర్ కుమారుడి చదువు నిమిత్తం రూ. 10వేలు, మరొక విద్యార్థికి రూ. 5వేలు ఆర్థిక సాహాయాన్ని ప్రత్తిపాడు మండల తహశీల్దార్ ఎం లీలా సంజీవ కుమారి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అనిల్ కుమార్, అంతోని కనికరం, తులసి వరలక్ష్మి, రవివర్మ, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - రొంపిచర్ల

మండలంలో అన్ని గ్రామాల్లో గల విద్యుత్ లైన్ల మరమ్మతులు నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఎఇ రాంబాబు శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. మండలంలో రొంపిచర్ల, మర్రిచెట్టు పాలెం, సుబ్బయ్యపాలెం,బుచ్చిపాపన్నపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో గల గ్రామాలలో విద్యుత్ లైన్ల మరమ్మతులు నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని అన్నారు. ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయటం జరుగుతుందని అన్నారు. ఆయా విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోనిగ్రామస్తులు తమకు సహకరించాలని ఆయన కోరారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణములోని విద్యుత్ సబ్ స్టేషన్ల లో మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు విద్యుత్ నిలిపివేత బడునని డిఇఇ ఆర్ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిలకలూరిపేట పట్టణములోని అన్ని ప్రాంతములో విద్యుత్ సరఫరా నిలివి వేయనున్నామని, విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

యువ కాపునాడు రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా రామకృష్ణ

ప్రజాశక్తి-నకరికల్లు

యువ కాపునాడు రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా నకరికల్లు కు చెందిన పానుగంటి రామకృష్ణ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రామకృష్ణను పూలమాలు వేసి ఘనంగా సత్కరించారు. రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో కాపులకు ఏ సమస్య వచ్చినా వారి వెన్నంటే ఉండి వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని తెలిపారు. అనంతరం తనకు పదవి ఇచ్చిన జాతీయ అధ్యక్షులు గాళ్ళ సుబ్రహ్మణ్యం,రాష్ట్ర అధ్యక్షులు మిద్దింటి కిషోర్ కుమార్‌కు కాపునాడు యువతకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భాను ప్రకాష్, బండి వర్ధన్, కాసా రామకృష్ణ, మొగరాల వెంకటేశ్వర్లు, బత్తిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి అడిగొప్పల జాతరకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి- దుర్గి

తెలుగు ఉమ్మడి రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన అడిగొప్పల శ్రీ నిదానంపాటి అమ్మవారి జాతర ఈ నెల 12న నిర్వహించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో ఎస్ నరసింహబాబు తెలిపారు. ఇద్దరు దాతల సహకారంతో రెండు పొంగలి షెడ్లు నేర్పించినట్లు తెలిపారు. అదేవిధంగా అడిగొప్పల నుంచి రాముడు కుంట మీదుగా వాహనాలు అమ్మవారి సన్నిధికి చేరేందుకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వచ్చేలా పొలాల బాటను జెసిబిల ద్వారా శుభ్రం చేయించారు. ఇప్పటికే అమ్మవారి లడ్డు ప్రసాదం అందజేసేందుకు సిద్ధం చేసినట్లు చెప్పారు. అదేవిధంగా ఆదివారం రోజు భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అడిగొప్పల నుంచి వచ్చే వాహనాలు ఆలయానికి కిలోమీటర్ దూరంలోనే ప్రత్యే కంగా వాహన పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు ఓబులేసినిపల్లె వైపు నుంచి వాహనాలు రాజా నగర్ సమీపంలో ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతర ప్రత్యేక అధికారిగా పల్నాడు జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి సత్యనారాయణరెడ్డిని ఉన్నతాధికారులు నియమించినట్లు ఈఓ తెలిపారు.

ముఖ ఆధారిత హాజరు నూరుశాతం అమలవ్వాలి

కలెక్టర్ శివశంకర్ ఆదేశాలు

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు జరిగేలా చూడాలని ఆయా శాఖల అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత వారంలో స్పెషల్ ఆఫీసర్లు గ్రామ సచివాలయంలో తనిఖీ విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

తనిఖీల్లో ముఖఆధారిత హాజరు నూరు శాతం అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, స్పందన కు వచ్చే సమస్యలను సచివాలయాల్లోని రికార్డుల్లో తప్పని సరిగా నమోదు చేయాలని, సచివాలయ ఉద్యోగులు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లే ముందు సచివాలయం బయట ఏర్పాటు చేసిన నోటీసు బోర్డులో ఆ వివరాలను నమోదు చేయాలని, సచివాలయ విధులకు హాజరయ్యే సమయంలో తప్పనిసరిగా ప్రభుత్వ యూనిఫామ్ ధరించాలని, సచివాలయ ఉద్యోగులు వ్యక్తిగత సెలవులు తీసుకోవడం, బయటకు వెళ్ళాలని అనుకున్న తరుణంలో ముందుగా సంబంధిత శాఖ మండల అధికారి అనుమతిని తప్పని సరిగా పొందాలని ఆదేశించారు. మార్చి 14 న జిల్లా వ్యాప్తంగా నిర్వహించే నులి పురుగుల నిర్మూలన కార్యక్రమానికి సంబంధించి ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు సంబంధిత మాత్రలు వేయించాలని చెప్పారు. మున్సిపల్ అధికారులు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,మెడికల్ ఆఫీసర్లు ఒక కమిటీగా ఏర్పాటై సచివాలయ ఉద్యోగులను ఒక్కో స్కూల్ కు పంపి పిల్లలందరితో నులిపురుగుల మాత్రలు వేయించాలన్నారు. ఎంత మంది పిల్లలకు మాత్రలు వేయించారో వారి వివరాలను అధికారులకు సూచించిన యాప్‌లో నమోదు చేయించాలని ఆదేశించారు.

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

వచ్చే సోమవారం నుంచి ప్రతి మండలం, గ్రామాల్లో వేసవి సందర్భంగా ఉచిత మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మిషన్ శోభకృత్ కార్యక్రమాన్ని జిల్లా అధికారులంతా తప్పని సరిగా విజయవంతం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సుమారు 2.50 లక్షల కిలోమీటర్లు పర్యటించి, 15 సంవత్సరాల పాటు వాడిన పాత వాహనాలు జిల్లాలో ఎన్ని ఉన్నాయెూ తెలుసుకొని వాటిని జిల్లా రవాణా శాఖాధికారి తో మాట్లాడి ప్రభుత్వ నిబంధనల ప్రకారం డిస్పోజ్ చేయాలన్నారు. అసంపూర్తి భవనాల విషయంలో ఏ శాఖ నుండి ఎంత నిధులతో భవన నిర్మాణాలకు చర్యలు తీసుకున్నారు, మిగతా పనులు పూర్తి చేయడానికి ఎంత నిధుల అవసరం అనే విషయంపై సంబంధిత శాఖల అధికారుల నుంచి వివరాల నివేదికను పొందాలని సూచించారు. సమావేశంలో డి.ఆర్.ఓ వినాయకం, ఆర్.డి.ఓ లు, స్పెషల్ ఆఫీసర్స్, మండల తహశీల్దార్లు, మండల పరిషత్ అధికారులు, మెడికల్ అధికారులు, పంచాయితీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్ర సిబ్బంది పనితీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

జిల్లా వైద్య శాఖాధికారికి ఫిర్యాదు

ప్రజాశక్తి - అచ్చంపేట

అచ్చంపేటలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు శుక్రవారం తనిఖీ చేశారు. వైద్యులు అందుబాటులో ఉండటం లేదని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవినీతి రాజ్యమేలు తోందని, రక్త పరీక్షలు సరిగా చేయడం లేదని ఆరోపణలు రావడంతో ఆయన తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో డాక్టర్లు అందుబాటులో లేకపోవడం, ఒపి తక్కువగా ఉండడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. హెల్త్ అసిస్టెంట్ గా పని చేస్తున్న చిరుద్యోగే, డాక్టర్లు, సిబ్బంది చేసే అన్ని పాత్రలు తానే పోషిస్తున్నాడని మండిపడ్డారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి ఫోన్ ద్వారా ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు.ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే మందులను గ్రామంలోని మెడికల్ షాపు ద్వారా విక్రయిస్తున్నారనే ఆరోపణలు వచ్చాయని, ఎన్నిసార్లు చెప్పినా సిబ్బంది వారి తీరు మార్చుకోవడం లేదని, అవినీతికి పాల్పడుతూ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

రెంటాలలో ఆర్‌డిఓ తనిఖీలు

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని రెంటాలలో 14వ రేషన్ దుకాణం, గ్రామ సచివాలయం, మెట్టుగుడు పాడులోని కస్తూరిబా పాఠశాలను గురజాల ఆర్డీవో అద్దయ్య శుక్రవారం తనిఖీలు చేశారు .రేషన్ దుకాణదారులు లబ్ధిదారులకు సక్రమంగా బియ్యం పంపిణీ చేయాలని సూచించారు అనంతరం గ్రామ సచివాలయంలోనే రికార్డులను పరిశీలించి ఉద్యోగులందరూ సమయ పాలన పాటించాలన్నారు మెట్టుగుడుపాడు గ్రామంలోనే కస్తూర్బా పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే పేద కుటుంబాల్లో మార్పు వస్తుందని విద్యార్థులంతా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని

ప్రిన్సిపాల్ కు సూచించారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.పుల్లారావు,ఆర్ఐ కాంతారావు, వీఆర్వో నరసయ్య, వెంకటేశ్వర్లు,పంచాయతి సెక్రెటరీ సురేష్ తదితరులు పాల్గొన్నారు

సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మండల పరిధిలోని చింతలతాండ గ్రామ సచివాలయాన్ని గురజాల డివిజనల్ అభివృద్ధి , మాచర్ల మండల ప్రత్యేక అధికారి గబ్రునాయక్ ,మాచర్ల ఎంపిడిఓ కోటేశ్వరరావు శుక్రవారం తనిఖీ చేశారు. సచివాలయం సిబ్బందికి సంబంధించిన పలు రికార్డులు, హాజరు పట్టికను పరిశీలించారు.

నులిపురుగుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-పెదకూరపాడు: ఈ నెల 14వ తేదీన పాఠశాలల విద్యార్థులకు ఆల్బెండిజోమ్ టాబ్లెట్లు పంపిణీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆల్బెండిజోమ్ పై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆల్బెండ జోమ్ పై అవగాహన కల్పించి, టాబ్లెట్లను అందజేశారు. తాళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు వెలిగొండ రెడ్డి, వైద్య సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామీణ బ్యాంకు డిపాజిట్లపై వడ్డీరేట్లు అధికం

ప్రజాశక్తి-పెదకూరపాడు

చిన్న,సన్న కారు రైతులు, బడుగు బలహీన వర్గాలకు చేయూత ఇస్తామని మండలంలోని లగడపాడు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ విజయ్ చైతన్య అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లగడపాడు,పరిసర ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు బ్యాంకు సేవను వినియోగించుకోవాలని కోరారు. ఈ గ్రామీణ బ్యాంకు డిపాజిట్లపై ఇస్తున్న వడ్డీ రేట్లు ఇతర బ్యాంకుల కన్నా అత్యధికంగా ఉన్నాయని గ్రామ ప్రజలందరూ డిపాజిట్ చేసుకొని లబ్ధి పొందాలని తెలిపారు. చిన్న సన్నకారు రైతులకు, బడుగు బలహీన వర్గాలకు చేయుతనిస్తూ, గ్రామీణ బ్యాంకుల్లో ప్రప్రథమంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అన్ని రకాల రుణ సదుపాయాలు తమ వద్ద ఉన్నాయని అనగా విద్యా ఋణములు, తనఖా ఋణములు, భూమి కొనుగోలు కొరకు ఋణములు తదితర అన్ని సదుపాయాలను గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు.

మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్న ఒకరు అరెస్టు

ప్రజాశక్తి-నకరికల్లు

తెలంగాణ మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొన్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. నరసరావుపేట ఎక్సైజ్ సీఐ కొండారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం త్రిపురాపురంలో గడిబోయిన సీతయ్య అనే వ్యక్తి వద్ద నుండి రూ.5 వేలు విలువగల తెలంగాణ మద్యాన్ని,టీవీఎస్ ఎక్సెల్ ని స్వాధీనం పరుచుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమంగా మద్యం అమ్మకాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

బస్సు కింద పడి విద్యార్థి మృతి

ప్రజాశక్తి-నాదెండ్ల

బస్సు ఎక్కుతూ కాలుజారి అదే బస్సు కిందపడి ఇంటర్మీడియట్ విద్యార్థి మృతి చెందిన సంఘటన మండలంలోని గణపవరం జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. నాదెండ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గణపవరానికి చెందిన విద్యార్థి వజ్జ మహేంద్ర (18) ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువు తున్నాడు.హోలీ పండుగ సందర్భంగా సెలవులకు ఇంటికి వచ్చి తిరిగి ఉదయం కాలేజీకి వెళ్లేందుకు కోల్‌కత్తా-చెన్నై జాతీయ రహదారిపైకి వచ్చాడు. గుంటూరు వైపు వెళ్లే బస్సు ఎక్కాడు. వెంటనే ఏదో ఫోన్ కాల్ అతనికి రావడంతో, దిగే ప్రయత్నంలో కాలుజారి ఆ బస్సు వెనక టైరు కింద పడి మృతి చెందాడు, విద్యార్థి తండ్రి ఓ కారు ట్రావెల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తల్లి అదే గ్రామంలో ఆశా వర్కర్. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరి పేట ప్రభుత్వ వైద్యశాలకు తరలిం చారు. నాదెండ్ల ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రాక్టికల్ నాలెడ్జ్ మెరుగుదలకు ఇంటర్న్‌షిప్ దోహదం

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించటానికి ప్రభుత్వం మొదలు పెట్టిన ఇంటర్న్‌షిప్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కలక్టరేట్‌లోని డిఆర్సీ సమావేశ మందిరంలో ఇంటర్నల్ షిప్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్న బిఏ, బికామ్ విద్యార్థులకు వారి మూడో సంవత్సరం మొదటి సెమిస్టర్‌లో ఇంటర్న్‌షిప్‌లో భాగంగా డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి మూడు నెలలు వివిధ ప్రభుత్వ సంస్థల్లో

సర్టిఫికెట్లు అందజేస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

ఇంటర్న్‌షిప్ ఇవ్వటం జరిగిందన్నారు. ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ, వెంకటేశ్వర యూనివర్శిటీ, ఆంధ్రా యూనివర్శిటీల్లో నిర్వహించిన జాబ్ మేళాలలో కమ్యూనికేషన్ స్కిల్స్ లేకపోవడం వలన చాలా మందిని కంపెనీలు రిజెక్ట్ చేశాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ కార్యాలయం, డీఆర్డీఏ, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, సిపిఓ కార్యాలయాల్లో, గ్రామ/వార్డు సచివాలయాలు, లీగల్ మెట్రాలజీ వంటి 12 ప్రభుత్వ సంస్థల్లో 197 మందికి మొదటి విడతగా ఇంటర్న్‌షిప్ ఇచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో జెసి రాజకుమారి, జెడ్పీ సిఈఓ మోహనరావు డీఆర్డీఏపీడీ హరిహరనాథ్, సోషల్‌వెల్ఫేర్ డిడి మధుసూధనరావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, గ్రామ/వార్డు సచివాలయాల జిల్లా అధికారి పద్మావతి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వడ్డేశ్వరం నుండి కొలనుకొండను కలుపుతూ సుమారు 245 మీటర్ల రోడ్డుక రూ.30 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మాణమైన సిసి రోడ్డు పనులు శుక్రవారంతో పూర్తయ్యాయి. ఈ రోడ్డు నిర్మాణం వలన రెండు గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

పొన్నూరు ఆర్ఐగా రామకృష్ణ

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్ :పొన్నూరు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా జి.రామకృష్ణ తహశీల్దార్ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు.గతంలో గుంటూరు ఈస్ట్ తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ పదోనతిపై పొన్నూరు బదిలీ పై వచ్చినట్లు జి. రామకృష్ణ తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటానాని తెలిపారు. సిబ్బంది అభినందనలు తెలిపారు.

మేడాకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి: గుంటూరు జిల్లా వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షులుగా మేడా వెంకటేశ్వరరావు (పండు) నియమించిన సందర్భంగా వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.డేవిడ్‌రాజ్, తాడేపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.ప్రకాశ్, బిసి సెల్ అధ్యక్షులు బి.దాసు అభినందనలు తెలిపారు. శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా నాయకులను కూడా సత్కరించారు.

'చేనేతను నిర్వీర్యం చేసింది చంద్రబాబే'

ప్రజాశక్తి- మంగళగిరి

రాష్ట్రంలో చేనేతను నిర్వీర్యం చేసింది టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి అన్నారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ బలహీన వర్గాల వారిని ఏ విధంగా మాట్లాడుతున్నారో లోకేష్ మాటల్లో అర్థమవుతుందని తెలిపారు. 175 నియోజకవర్గాల్లో ఉన్న ఏకైక చేనేత అసెంబ్లీ సీటు మంగళగిరిలో నారా లోకేష్ పోటీ చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. తాను ఆప్కో చైర్మన్‌గా పదవి చేపట్టి 35 రోజులైందని, అన్ని ప్రాంతాలకు తిరిగి పరిశీలిస్తున్నానని తెలిపారు.

అరుణాచలంగిరి ప్రదక్షిణ మహోత్సవానికి ప్రత్యేక బస్సు

ప్రజాశక్తి - తెనాలి రూరల్

తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలం గిరి ప్రదక్షిణ మహోత్సవానికి యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ రాజశేఖర్ శుక్రవారం తెలిపారు. వచ్చే నెల 6న పౌర్ణమిని పురస్కరించుకొని తెనాలి డిపో నుంచి 4వ తేదీ రాత్రి 9 గంటలకు ప్రత్యేక సర్వీసును ఏర్పాటు చేశామన్నారు. ఈ బస్సు 5న ఉదయం శ్రీకాళహస్తి చేరుతుందని, 7వ తేదీ ఉదయం 6 గంటలకు తెనాలికి చేరుతుందన్నారు. ఒక్కో ప్రయాణికునికి రూ.2,520 చార్జిగా నిర్ణయించామన్నారు. 96278 సర్వీస్ నెంబర్‌తో ఆన్లైన్ రిజర్వేషన్ కూడా అందుబాటులో ఉందని తెలిపారు. వివరాలకు 08644 221125, 7386892492 నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు .

నాయీబ్రాహ్మణులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

ప్రజాశక్తి -మేడికొండూరు

నాయిబ్రాహ్మణులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని ఏపీ నాయి బ్రాహ్మణ జేఏసీ నాయకులు తాడికొండ నరసింహారావు అన్నారు. ఇటీవల మేడికొండూరు మండలంలో పేరేచర్ల గ్రామంలోని టి హరినాథ్ బాబు కుటుంబంపై దాడి చేసి, అక్రమ కేసు బనాయించిన దుడికి రామాంజనేయులు, ఆదినారాయణలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ కేసు ఎత్తివేయాలని శుక్రవారం మేడికొండూరు సిఐ వాసుకి వినతి పత్రం అందజేశారు. అనంతరం మేడికొండూరు తహశీల్దారు కె కరుణ కుమార్ నిజ నిర్ధారణ కమిటీ వేసి నిజాన్ని నిర్ధారణ తెలిపరచాలని వినతి పత్రం అందించి కోరారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో నరసింహారావు మాట్లాడుతూ ఈ కేసులో చదువుకునే విద్యార్థులపై అక్రమంగా కేసులు బనాయించడం అత్యంత దుర్మార్గమని

సిఐ వాసుకి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

అన్నారు. కుల నిర్మూల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బండి కోళ్ల విజయభాస్కరరావు, బీసీ మహాజన సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉగ్గం సాంబశివరావు, ఆర్ పి ఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి విప్పర్ల మత్తయ్య, విసికె పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కైలా జయసుధ, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల వీరాస్వామి, నాయీబ్రాహ్మణ జేఏసీ గుంటూరు నగర కన్వీనర్ తాళ్లూరు శీనులు పాల్గొన్నారు.

ఫేక్ లెటర్‌తో పోస్టులు పెట్టారని ఫిర్యాదు

ప్రజాశక్తి -మంగళగిరి:ఫేక్ లెటర్‌తో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని టిడిపి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి శుక్రవారం మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వైసిపి సోషల్ మీడియా కార్యకర్త పి కృష్ణవేణి, వి.వనిత పై టిడిపి జాతీయ కార్యాలయం పేరిట ఫేక్ లెటర్‌తో పోస్టులు చేయడం జరిగిందని ఫిర్యాదు చేశారు. కృష్ణవేణి తన సోషల్ మీడియా ఖాతాలో దళిత నాయకురాలు రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు వి వనితకు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కే అచ్చం నాయుడు రాసినట్లుగా ఒక ఫేక్ లెటర్ సృష్టించి ఖాతాలో పెట్టడం జరిగిందని ఫిర్యాదుల పేర్కొన్నారు. వెంటనే కృష్ణవేణి పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. టిడిపి తెలుగు మహిళా నాయకురాలు టి జానకి దేవి, జి కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

రాజ్‌కుమార్‌పై చర్యలకు ఫిర్యాదు

ప్రజాశక్తి-తాడేపల్లి:ఉండవల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త తమ్మా శంకర్‌రెడ్డిపై గంజాయి కేసులు పెడతామంటూ బెదిరింపులకు పాల్పడుతున్న వైసిపి సోషల్ మీడియా కార్యకర్త రాజకుమారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఫిర్యాదు చేశారు. గత కొన్ని రోజులుగా తనపై గంజాయి కేసులు పెడతామని, ఏమైనా చేయగలమని తనపై బెదిరింపులు వస్తున్నాయని, మంగళగిరి మండలం పెదవడ్లపూడికి చెందిన రాజకుమారిపై చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. శంకర్‌రెడ్డి వెంట పార్టీ మండలాధ్యక్షులు ఎ.సుబ్బారావు, కె.శేషు, డి.జ్యోతిబసు, ఆర్.కిరణ్, వి.నరేంద్ర, డి.కృష్ణ ఉన్నారు. తాడేపల్లి పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

పొలాల్లో కారు బోల్తా

ప్రజాశక్తి-తాడేపల్లి:అమరావతి కరకట్టపై నుండి అతివేగంగా వెళ్తున్న కారు ఎగిరి పొలాల్లోకి బోల్తా కొట్టింది. సిఎం క్యాంపు కార్యాలయం నుండి ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్ దాఖలు సందర్భంగా అసెంబ్లీకి ర్యాలీగా వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం సంభవించిన సమయంలో కారులో నలుగురు వ్యక్తులు ఉన్నారు. చిన్నపాటి గాయాలతో వారు బయటపడ్డారు. కైకలూరు ఎమ్మెల్సీ జయమంగళ అనుచరులుగా వీరిని గుర్తించారు. బోల్తా కొట్టిన కారును క్రేన్ సహాయంతో పోలీసులు బయటకు తీశారు.

ఎలక్ట్రికల్ వైరు చోరీ కేసులో నిందితులు అరెస్టు

తాడికొండ :తాడికొండ తుళ్ళూరు,అమరావతి, పోలీస్ స్టేషన్ పరిదిలో ప్రైవేటు వెంచేర్స్ , జగనన్న హౌసింగ్ కాలనీలో ఎలక్ట్రికల్ కండక్టర్ వైరు చోరీలకు పాల్పడుతున్న నిందితులను శుక్రవారం అదుపులోకి తీసుకున్న సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ నాగార్జున వివరాల ప్రకారం.. పూజల నాగబాబు, గంగవరపు శ్రీనివాసరావు,గాలి వెంకటేశ్వర్లు, మర్రి శివ శంకర్ గురువారం రాత్రి తాడికొండ క్రాస్ రోడ్ వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా వారు ఎలక్ట్రికల్ వైర్ చోరీలకు పాల్పడుతున్నట్టు నిర్ధారించారు. వారి అరెస్ట్ చేసి వారివద్ద వున్న చోరి సొత్తును స్వాదీనం చేసుకోని రిమాండ్ నిమిత్తం శుక్రవారం కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - పెదనందిపాడు

ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా శనగల కొనుగోలు కార్యక్రమాన్ని చేపట్టి రైతులకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే మేకతోటి సుచరిత అన్నారు. శుక్రవారం పెదనందిపాడు శనగల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సుచరిత ప్రారంభించారు. అనంతరం మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ రైతు సోదరులు మద్దతు ధరకు శనగలు అమ్ముకోవడానికి ఈ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఒక క్వింటాల్ శనగలు రూ.5,335ల

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుచరిత

మద్దతు రేటుకు కొనుగోలు చేస్తారని మండల వ్యవసాయ అధికారిని బి.సుధారాణి తెలిపారు, ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ నల్లమోతు శివరామకృష్ణ, ఏబీ పాలెం సొసైటీ చైర్పర్సన్ కూరేటి భూషయ్య, ఎంపీపీ టి హెబ్సిబా , డిఏఓ వెంకటేశ్వర్లు, మార్కుఫెడ్ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కె. రత్నకుమార్

చట్టాలపై మహిళలకు అవగాహన

ప్రజాశక్తి-తాడేపల్లి:తాడేపల్లి పట్టణంలోని డోలాస్‌నగర్ గుడ్‌షెఫర్డ్ కాన్వెంట్‌లో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి లోక్ అదాలత్ గుంటూరు కె.రత్నకుమార్ మాట్లాడుతూ మహిళలకు గృహహింస, మనోవర్తి, నిర్భయ చట్టాలపై అవగాహన కల్పించారు. సరైన సాక్ష్యాలు లేకపోవడం వల్లే చాలా కేసుల్లో దోషులు తప్పించుకుంటున్నారని ఆందోళన వెలిబుచ్చారు. మహిళలు ధైర్యంగా ముందుకొచ్చి తమకు జరిగే అన్యాయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. సిస్టర్ లత మాట్లాడుతూ తల్లిగా, చెల్లిగా, భార్యగా బాగోగులు చూస్తున్న మహిళలు తమ జీవితాలను త్యాగం చేస్తున్నారని అన్నారు. సిస్టర్ ఊర్మిళ, మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డి.శ్రీనివాసకుమారిలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గుడ్‌షెఫర్డ్ కాన్వెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

కొమ్మారెడ్డి కిరణ్‌కు సన్మానం

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్:ఎంటిఎంసి పరిధిలోని గుండిమెడలో టిడిపి తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్‌ను శుక్రవారం ఆర్‌సియం మత గురువులు, సంఘ పెద్దలు శాలువా కప్పి సన్మానించారు. గత రెండు రోజులకు పైగా గ్రామంలో జరిగిన తపస్సు కాల ఆరాధనలకు తన వంతు సహాయంగా అన్నదానం చేసిన కొమ్మారెడ్డి కిరణ్‌ను సన్మానించినట్లు టిడిపి తాడేపల్లి మండల ఉపాధ్యక్షులు గుండిమెడ రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ మొలుగుపాటి ప్రకాష్, ఫాదర్ శౌరీ బాబు, మరియ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్:ఏంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి సచివాలయం ఆవరణలో శుక్రవారం సాయంత్రం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిపిఎం జానకమ్మ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేసుకోవడం వలన, వ్యవసాయ ఖర్చు తగ్గి, పంటలు బాగా పండుతాయని అన్నారు. ఈ ప్రకృతి వ్యవసాయం వలన పండిన పంటల దిగుబడి అధికంగా రావడమే కాకుండా, రైతులకు మంచి లాభాలు వస్తాయని అన్నారు. రసాయనిక ఎరువులతో కాకుండా, ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన కూరగాయలు, ఆకుకూరలు తీసుకోవడం వలన ప్రజల ఆరోగ్య వంతులుగా ఉంటారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ కె శ్రీదేవి, రాణి, ఐసిఆర్‌పీలు, గ్రామ రైతులు అమ్మిశెట్టి రంగారావు, గడ్డం తాతారావు, కర్రీ పాలు, బిరుదు గడ్డ సంసోను, అమ్మిశెట్టి రమేష్, నల్లపు ప్రశాంతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-తాడేపల్లి:విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1 :30 నిమిషాల వరకూ నులకపేట, ఇండస్ట్రియల్ కాలనీ, శివదుర్గాపురం, బాబూ జగ్జీవన్‌రామ్ కాలనీ, లెనిన్ కాలనీ, ఇస్లాంపేట, ప్రకాష్‌నగర్, జిఎంసి కాలనీ, పాతపంచాయతి కార్యాలయం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని డిఇ ఎ.సత్యనారాయణ,ఎఇ షణ్ముఖరావు ప్రకటనలో తెలిపారు.

సాదియా అల్మాస్‌కు మరో పతకం

ప్రజాశక్తి - మంగళగిరి

హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో 9వ తేదీ నుండి నిర్వహిస్తున్న ఆలిండియా అంతర్ యూనివర్సిటీల పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మంగళగిరికి చెందిన షేక్ సాదియా అల్మాస్ బంగారు పతకం సాధించినట్లు కోచ్ షేక్ సందాని శుక్రవారం తెలిపారు. బెంచ్ ప్రెస్ 77.5 కిలోలు, స్కాట్ 200 కిలోలు, డెడ్ లిఫ్ట్ 175 కిలోలు మొత్తం 452 కిలోల బరువునెత్తి ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఇప్పటికే పలు పతకాలు సాధించిన సాదియా అల్మాస్ మరో పతకం సాధించడంపై ప్రముఖులు అభినందనలు తెలిపారు.

తైక్వాండోలో కిట్స్ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

హారిక సౌజన్యను అభినందిస్తున్న కిట్స్ కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ఇసిఇ ద్వితీయ సంవత్సరం చదువుతున్న హారిక సౌజన్య తైక్వాండోలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు తెలిపారు. ఇటీవల నిర్వహించిన పోటీల్లో అండర్ 73 కిలోల విభాగంలో రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో బంగారు పతకం సాధించి జాతీయ పోటీలు అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ మేరకు హారిక సౌజన్యను శుక్రవారం అభినందించారు. తమ విద్యార్థులు విద్య, ఉద్యోగాలతోపాటు, క్రీడల్లోనూ రాణిస్తున్నారని, ముందుందు ఇలాంటివి మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. సౌజన్యను అభినందించిన వారిలో కళాశాల సెక్రెటరీ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ హరిబాబు, డాక్టర్ ఆదినారాయణ ఉన్నారు.

సిమ్స్‌లో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక సిమ్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఎంఎన్‌సిలో దిగ్గజ సంస్థలు అయిన రెడ్డీస్ ఫార్మా, ఆరబిందో, హెటిరో లాంటి అనేక సంస్థలు హాజరయ్యాయి. సిమ్స్ కరస్పాండెంట్ అండ్ సెక్రెటరీ డాక్టర్ బి.శివశిరీష మాట్లాడుతూ తమ కళాశాలలో చదివే విద్యార్థుల కోసం ఎంఎన్‌సి కంపెనీల నుండి గొప్ప అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయా కంపెనీల్లో ఉద్యోగాలకు పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు.

ప్రజాప్రతినిధుల ఎదుట పెన్షనర్ల గోడు

ప్రజాశక్తి-గుంటూరు

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావుకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు రెండో రోజు కార్యక్రమంలో భాగంగా అసోసియేషన్ నాయకులు శుక్రవారం ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపిలకు వినతిపత్రాలు అందచేశారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, లేళ్ల అప్పిరెడ్డి, డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, షేక్.మొహమ్మద్ ముస్తఫాకు వినతి పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.నరసింహారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెన్షనర్లకు ప్రతినెలా ఒకటో తేదీన జీతం అందేలా చూడాలని కోరారు. 2018 నుండి బకాయి ఉన్న డిఎలు, 11వ పిఆర్‌సి అరియర్లు వెంటనే చెల్లించాలని, అన్ని ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందేట్లు చూడాలని, పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులు వెంటనే చెల్లించాలని, 12వ పే కమిషన్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు సానుకూలంగా స్పందించి, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణయ్య, కోశాధికారి సిహెచ్.వి.బ్రహ్మం, ఇసి సభ్యులు ప్రమీలారాణి, విజయలక్ష్మి, కార్యవర్గ సభ్యులు ఎ.గురవయ్య, శేషారామ్, రవిశంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రభుదాసు, రాష్ట్ర కోశాధికారి టివిఎస్ఎస్ఆర్ఎ.శర్మ, అదనపు కార్యదర్శి గౌరీకాంత్ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో నిరసన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని సంఘం జిల్లా కార్యాలయం ఎదుట శుక్రవారం పెన్షనర్లు నిరసన తెలిపారు. ప్రతినెలా ఒకటోతేదీన పెన్షన్ జమ చేయాలని, డిఎ బకాయిలు, పిఆర్‌సి బకాయిలు విడుదల చేయాలని, ఇహెచ్ఎస్‌పై అన్ని గుర్తింపు పొందిన హాస్పిటల్స్‌లో వైద్యం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.నాగరాజు, జిల్లా నాయకులు సాయిబాబు, ఎ.సుబ్బారావు, సాంబశివరావు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

పిల్లలకు ఒత్తిడి లేని సమాజాన్ని అందిద్దాం

- క్యాట్ అధ్యక్షులు జిఎస్ఆర్ మోహనరావు
- ఉగాది బాలోత్సవం బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తాడేపల్లి

బాలోత్సవం బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

విద్యార్థులకు ఒత్తిడి లేని సమాజం నిర్మించడానికి అందరం కృషి చేద్దామని కాన్ఫడరేషన్ ఆఫ్ అపార్టుమెంట్స్ అసోసియేషన్ (క్యాట్) అధ్యక్షులు జిఎస్ఆర్ మోహనరావు పిలుపునిచ్చారు. ఉగాది బాలోత్సవం బ్రోచర్‌ను స్థానిక నవోదయ కాలనీలో నేతాజీ అపార్టుమెంట్‌లో ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం బాలోత్సవం నిర్వాహకులు కొట్టే కరుణాకర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మోహనరావు మాట్లాడుతూ మంగళగిరి-తాడేపల్లి బాలోత్సవం, క్యాట్ ఆధ్వర్యంలో ఈనెల 22న కుంచనపల్లి అరవింద హైస్కూల్‌లో నిర్వహిస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరిలో ప్రతిభ ఉంటుందని, దాన్ని వెలికితీయడమే తమ ధ్యేయమని చెప్పారు. సెల్‌ఫోన్లు, టీవీల కారణంగా పిల్లల్లో ఆటపాటలు, వ్యాయామం, శారీరక శ్రమ తగ్గాయని, నాలుగు గోడుల మధ్య పుస్తకాల కుస్తీ, పాఠాల బట్టీ, హోంవర్క్ యుద్ధం, బడిపిల్లల జీవితంగా మారిపోయిందని ఆందోళన వెలిబుచ్చారు. మార్కులు, ర్యాంకుల కోసం పోటీపడుతున్న పెద్దలు, పిల్లలకు ఏది ఇష్టమో దాన్ని ప్రోత్సహించడం లేదని అన్నారు. పాఠశాలలో తాను చదువుకునే రోజుల్లో పెద్ద పెద్ద ఆటస్థలాలు, క్రాఫ్ట్, డ్రాయింగ్ ఉపాధ్యాయులు ఉండేవారని, ప్రస్తుతం మచ్చుకైనా కానరావడం లేదని గుర్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో పిల్లల్లో వికాసం కోసం నిర్వహిస్తున్న బాలోత్సవం జయప్రదానికి అందరూ సహకరించాలని కోరారు. బాలోత్సవం ప్రధాన కార్యదర్శి, అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.శ్రీపతిరాయ్ మాట్లాడుతూ గత డిసెంబర్‌లో జరిగిన బాలోత్సవం మొదటి పిల్లల పండుగకు తమ కళాశాల వేదిక కావడం గర్వకారణమన్నారు. ఎంటిఎంసి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి మాట్లాడుతూ పిల్లలు ఎన్ని నేర్చుకున్నా, వాటిని ప్రదిర్శించేందుకు వేదికలు, వేడుకలు పెద్దగా ఉండటం లేదని, బాలోత్సవం ద్వారా చిన్నారుల్లోని ప్రతిభాపాటవాలను వెలికితీయడం సాధ్యపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో నేతాజీ టవర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ధర్మారావు, బాలోత్సవం నిర్వాహకులు వై.సుబ్బారావు, క్యాట్ అధ్యక్ష కార్యదర్శులు జిఎస్ఆర్ మోహనరావు, రామచంద్రరావు, కోశాధికారి జగన్‌మోహనరావు, రెయిన్‌బో విల్లాస్ ప్రెసిడెంట్ ఆర్.రమేశ్‌బాబు, బాలోత్సవం నిర్వాహకులు నాగరాజు, రియాజ్ బాషా, ఇ.వెంకటేశ్, పి.శ్రీలక్ష్మి, వై.బర్నబాసు, జి.అవినాష్‌రెడ్డి, బి.రామారావు పాల్గొన్నారు.

పిల్లలకు గొడ్డుకారం పెడతారా..?

పిల్లుట్ల కెజిబివి ప్రిన్సిపాల్, అకౌంటెంట్‌పై ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి ఆగ్రహం

ప్రజాశక్తి- పిడుగురాళ్ల, కారెంపూడి

పిల్లుట్లలో కెజిబివి విద్యార్థినులకు గతంలో కారంతో టిఫిన్ పెట్టగా దానిపై చైర్మన్‌కు అందిన ఫిర్యాదు ఫొటో

పలు అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ సిహెచ్ విజయప్రతాప్‌రెడ్డి శుక్రవారమూ పరిశీలనలు కొనసాగించారు. పలు అంశాలపై సిబ్బందిని హెచ్చరించారు. పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల, మాచవరం, కారెంపూడి మండలాల్లో తనిఖీల్లో భాగంగా మాచవరం మండలం పిల్లుట్ల కస్తూర్బా పాఠశాలలో పిల్లలకు టిఫిన్, భోజనంలో గొడ్డుకారం వేస్తున్నారని, సరుకులను పక్కదారి పట్టిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని ప్రిన్సిపల్, సిబ్బంది ప్రశ్నించారు. పిల్లలతో ఏకాంతంగా మాట్లాడి వారి వద్ద నుంచి సమాచారం తీసుకున్నారు. ప్రిన్సిపల్, అకౌంటెంట్‌పై చర్యల కోసం జెసికి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. పిడుగురాళ్లలోని సివిల్ సప్లయీస్ గోదామును పరిశీలించారు. రేషన్ డీలర్లకు ఇచ్చే సరుకుల తూకంలో తేడాలు ఉండడంతో డిప్యూటీ తహశీల్దార్‌ను వివరణ అడిగి హెచ్చరించారు. కారంపూడి మండలం చింతపల్లిలో అంగన్వాడీ కేంద్రం నిర్వహణ, పౌష్టికాహారం పంపిణీలో ఫిర్యాదులు రావడంతో టీచర్‌ను తొలగించాలని ప్రాజెక్టు డైరెక్టర్ అరుణను ఆదేశించారు. కారంపూడి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులతో మురుగుదొడ్లు కడిగించారనే ఫిర్యాదుపైనా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమకు వచ్చిన ఫిర్యాదుల మేరకు తనిఖీలు చేశామని, ఆహారానికి సంబంధించిన అంశాలు మినహా మిగతా అంశాలను తమ పరిధిలోకి రావని చెప్పారు. అంగనవాడి కేంద్రాలు, రేషన్ షాపులు హైస్కూలు, హాస్టల్స్‌పై ఫిర్యాదు వస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్లు చక్రవర్తి, శ్రీనివాస్ యాదవ్, ఎంపిడిఒలు కాశయ్య, జి.శ్రీనివాస్‌రెడ్డి, ఎంఇఒలు వి.రాజు, నాగయ్య పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎంలో ఎంటెక్ అడ్మిషన్లు ప్రారంభం

సీటు సాధించిన వారికి నూరుశాతం ట్యూషన్ ఫీజు రాయితి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 2023-24 విద్యా సంవత్సరానికి ఎంటెక్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాలకు సంబంధించిన ప్రోగ్రామ్స్‌లో విద్యార్థులకు ప్రవేశాలను కల్పిస్తోంది. ఈ మేరకు వివరాలను అడ్మిషన్స్ డైరెక్టర్ యలంపల్లి శివశంకర్ శుక్రవారం ఓ ప్రకటన ద్వారా వెల్లడించారు. టెస్ట్, ఇంటర్, బీటెక్‌లో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన బీటెక్ విద్యార్థులు ఎంటెక్ కోర్సుకు దరఖాస్తు చేసేందుకు అర్హులుగా డాక్టర్ శివశంకర్ పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఏపీ ఎస్ఆర్ఎం వెబ్‌సైట్‌లో రూ.1200 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంటెక్ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ ప్రోగ్రాములు ఉంటాయని, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌లో వివిఎస్ఎస్ఐ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మెకానికల్ ఇంజినీరింగ్ డిపార్టుమెంట్‌లో థర్మల్ ఇంజినీరింగ్, మెటీరియల్స్ అండ్ మ్యానుఫాక్చరింగ్ ప్రోగ్రాంలను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. దరఖాస్తుల పరిశీలనానంతరం ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హత గల వారికి ప్రవేశాలు కల్పిస్తామని, ఎంటెక్‌లో సీటు సాధించిన వారికి నూరుశాతం శాతం ట్యూషన్ ఫీజు రాయితీ ఉంటుందనీ, దీంతో పాటు ఏడాదికి రూ.72 వేల స్టయిఫండ్ అందుతుందని తెలిపారు. తరగతులు ఆగస్టులో ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు.